
చట్టం

సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

సోమవారం
హైదరాబాద్
24.03.2025

సంపుటి : 15 సంచిక: 195
పేజీలు: 8 వెల: రూ.5

@ChattamTV

## రైజర్స్ వైల్డ్‌ఫైర్

ఈ ఐపీఎల్ సీజన్‌లో సన్‌రైజర్స్‌హైదరాబాద్ స్లోగన్! ఫైర్ కాదురా బాబు ఇది వైల్డ్‌ఫైర్ అంటూ రైజర్స్ బ్యాటర్లు ఉప్పల్‌లో రికార్డుల హోరు సృష్టించారు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లను చీల్చిచెండాడుతూ సుదీర్ఘ ఐపీఎల్ చరిత్రలో రెండో అత్యుత్తమ స్కోరు (286)ను తమ పేరిట లిఖించుకున్నారు. అభిషేక్‌శర్మ, హెడ్ జోరుతో మొదలైన రైజర్స్ పరుగుల వరద ఇషాన్ కిషన్ ధనాధన్ సెంచరీతో పతాక స్థాయికి చేరుకుంది. రైజర్స్ తరపున తొలి మ్యాచ్ ఆడుతున్న పాకెట్ డైనమైట్ ఇషాన్.. ఉప్పల్‌లో రాజస్థాన్ బౌలర్లను ఊచకోత కోశాడు. కండ్లు చెదిరే ఫోర్లు, సిక్స్‌లతో అభిమానులను హోరెత్తించాడు. భారీ లక్ష్యఛేదనలో జురెల్, శాంసన్ అర్ధసెంచరీలతో పోరాడినా జట్టును గెలిపించలేకపోయారు. ఈ సీజన్‌లో హైదరాబాద్ తమ ప్రత్యర్థులకు కాస్కోండి అంటూ హెచ్చరికలు పంపి 18వ సీజన్‌ను అదిరిపోయే రికార్డులతో మొదలుపెట్టింది.

# బీఆర్ఎస్ ఓటమిలో జనాల తప్పులేదు

- అసూయ, ద్వేషం, ఆశ.. ఈ మూడే మా ఓటమికి ప్రధాన కారణం
- కేసీఆర్ పై ద్వేషం నింపి ప్రజల మనసు మార్చారు
- తెలంగాణకు మొదటి నుంచి నమ్మక ద్రోహం చేసిన పార్టీ కాంగ్రెస్
- ఇప్పుడు ఏ రైతు కళ్లల్లో చూసినా కన్నీళ్లే కనిపిస్తున్నాయి
- కాంగ్రెస్ పెట్టే బాధలు చూసి అందరూ కేసీఆర్ నే గుర్తు చేసుకుంటున్నరు
- రాష్ట్రంలో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం చారిత్రక అవసరం
- గులాబీ పార్టీ పని అయిపోయిందన్న వారి నోరు మూయించాలి
- ఏప్రిల్ 27న జరిగే వరంగల్ సభకు జనం, కార్యకర్తలు భారీగా తరలిరావాలి
- కరీంనగర్ లో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ కామెంట్స్



**చట్టం , హైదరాబాద్:** బీఆర్ఎస్ ఓటమిలో ప్రజల తప్పేం లేదని.. కేసీఆర్ మీద ద్వేషం నింపి జనాల మనసు మార్చారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ ప్రజల బాగు కోసం బీఆర్ఎస్ మళ్లీ గెలవడం చారిత్రక అవసరమన్నారు. కరీంనగర్ లో ఆదివారం జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఏప్రిల్ 27న జరిగే వరంగల్ సభకు లక్షలాదిగా ప్రజలు, కార్యకర్తలు తరలివచ్చి బీఆర్ఎస్ పని అయిపోయిందని మాట్లాడుతున్న వారినోళ్లు మూతలు పడేలా చేయాలని పిలుపునిచ్చారు. కరీంనగర్‌లో బీఆర్ఎస్ పార్టీ చాలా బలంగా ఉందని, కేసిఆర్ కు కరీంనగర్ సెంటిమెంట్ అని, ఇక్కడి నుంచి ఏ కార్యక్రమం మొదలుపెట్టినా సూపర్ హిట్ అవుతుందని నమ్ముతారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ పెట్టిన తర్వాత మొట్టమొదటి బహిరంగ సభ సింహగర్జన మే 17, 2001 నాడు ఇదే కరీంనగర్‌లో ఎస్ఆర్ఆర్ మైదానంలో కేసీఆర్ పెట్టి తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశారన్నారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎక్కడుంది తెలంగాణ అని అప్పటి పీసీసీ అధ్యక్షుడు పిచ్చి ప్రేలాపనలు చేస్తే దానికి స్పందించి కేసీఆర్ రాజీనామా చేస్తే.. రెండు లక్షల ఓట్లతో గెలిపించి కరీంనగర్ దమ్ము చూపించిందని గుర్తు చేశారు. అధికార పక్షానికి ముచ్చెమటలు పట్టిస్తూ.. ప్రతిపక్షం అంటే ఎలా ఉండాలో 15 నెలల నుంచి బీఆర్ఎస్ చూపిస్తోందని, కాలం బాలేనప్పుడు వానపాములు కూడా నాగుపాముల లెక్క బుసకొడతాయని.. గ్రామ సింహాలు కూడా నిజమైన సినిమాల లెక్క గర్జిస్తాయన్నారు. బీజేపీ, కాంగ్రెస్‌లు దొందూ దొందే.. రెండు పార్టీలు తెలంగాణ ప్రయోజనాలకు శత్రువులే అని అని కేటీఆర్ విమర్శించారు.

**అందరి లెక్కలు సెటిల్ చేస్తం..**

తెలంగాణకు మొదటి నుంచి ద్రోహం చేసిన పార్టీ కాంగ్రెస్ అని, తెలంగాణలో ఏ ఊరికి పోయినా రైతు కళ్లల్లో కన్నీళ్లే కనిపిస్తున్నాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యం అంటే పోలీస్ రాజ్యం, అణిచివేతల రాజ్యమన్నారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి తప్పకుండా వస్తుందని, బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించే ఏ ఒక్కరిని వదిలిపెట్టే సమస్య లేదన్నారు. రిటైర్ అయి వేరే దేశానికి పోయినా తిరిగి రప్పించి అన్ని లెక్కలు సెటిల్ చేస్తామని హెచ్చరించారు. అసూయ, ద్వేషం, ఆశ ఈ మూడే బీఆర్ఎస్ ఓటమికి కారణాలని, కేసీఆర్ మీద ద్వేషం నింపి జనాల మనసు మార్చారని మండిపడ్డారు. ఏప్రిల్ 27 తర్వాత మెంబర్షిప్ కార్యక్రమం ప్రారంభం అవుతుంది. ఆ తర్వాత కొత్త కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. పార్టీని కాపాడే వాళ్లకే పెద్ద పీట వేస్తామని, ప్రజల్లో ఉండకుండా ఎమ్మెల్యే చుట్టూ తిరిగే వాళ్లకు అవకాశం ఉండదన్నారు. బీజేపీ, కాంగ్రెస్ మోసాన్ని ఎండ కట్టాలని, తెలంగాణలోని అన్ని వర్గాలకు జరిగిన అన్యాయాన్ని లెక్కలతో సహా చెప్పే సత్తా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులకు ఉండాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలను గెలిపించుకోవడానికి మేమంతా కష్టపడతామని, రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 13కు 13 స్థానాల్లో గులాబీ జెండా ఎగరాలని దిశా నిర్దేశం చేశారు.

**కేసీఆరే కావాలని అంటున్నరు..**

రైతులే కాదు రాష్ట్రవ్యాప్తంగా ఎవరిని పలుకరించినా బాధ వ్యక్తం చేస్తున్నరని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పెట్టే బాధలు చూసి ఇప్పుడు అందరికీ కేసీఆర్ గుర్తుకొస్తున్నరని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతుబంధుకు రాంరాం చెప్తరని కేసీఆర్ ముందే చెప్పారుని, అయినా వినిపించుకోలేదని అన్నారు. కాంగ్రెసోళ్లు ఇందిరమ్మ రాజ్యం తెస్తమని చెప్పినా ఓట్లేసింద్రని, ఇందిరమ్మ రాజ్యమంటే ఎమర్జెన్సీ రాజ్యమనే సంగతి మర్చిపోయినట్టున్నరని కేటీఆర్ మండిపడ్డారు.

## బైక్ ర్యాలీలో మహిళా కానిస్టేబుల్ కు గాయం

కరీంనగర్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి హాజరైన కేటీఆర్ కు ఘన స్వాగతం పలుకుతూ పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించాయి. ఈ ర్యాలీలో బందోబస్తుకు వచ్చిన మహిళా కానిస్టేబుల్ పద్మజను ఓ యువకుడు ప్రమాదవశాత్తు బుల్లెట్ బైక్‌తో ఢీకొట్టాడు. ఈ ఘటనలో ఆమె కాలు విరగడంతో ఆస్పత్రిలో చేరారు. దీంతో ఆస్పత్రికి వెళ్లిన కేటీఆర్ ఆమెను పరామర్శించారు. చికిత్సకు అన్ని విధాలుగా సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కేటీఆర్ వెంట బీఆర్ఎస్ నేతలు వినోద్, గంగుల కమలాకర్, కౌశిక్ రెడ్డి తదితరులు ఉన్నారు.


## శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు రండి



- సీఎం రేవంత్ ను ఆహ్వానించిన
- మంత్రులు, భద్రాచలం అర్చకులు

**చట్టం , హైదరాబాద్ :** శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించే బ్రహ్మోత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డిని మంత్రి కొండా సురేఖ, దేవస్థానం అర్చకులు ఆహ్వానించారు. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును మంత్రి కొండా సురేఖ ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన భూసేకరణ సహా ఇతర వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ, నిధులకు సంబంధించిన పూర్తి వివరాలు అందించాలని ఈ సందర్భంగా అధికారుల్ని ఆదేశించారు.

## రైజింగ్ విక్టరీ




**చట్టం , స్పోర్ట్స్:** హైదరాబాద్ లోని క్రికెట్ ఫ్యాన్స్‌కు ఉప్పల్ మ్యాచ్ జోష్ నింపింది. ఐపీఎల్-2025 సీజన్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ భారీ విజయంతో మొదలుపెట్టింది. ఉప్పల్ స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 44 పరుగుల రన్స్ భారీ విజయం సాధించింది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 286 పరుగుల భారీ స్కోరు చేసింది. టార్గెట్ చేజింగ్ లో లో రాజస్థాన్ 6 వికెట్లకు 242 రన్స్ చేసింది. ధ్రువ్ జురెల్ (70; 35 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్స్‌లు), సంజు శాంసన్ (66; 37 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లు)ల పోరాటం సరిపోలేదు. యశస్వి జైస్వాల్ (1), రియాన్ పరాగ్ (4) ఇలా వచ్చి అలా వెళ్లిపోయారు. చివర్లో షిమ్రాన్ హెట్‌మయర్ (42; 23 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్స్‌లు), శుభమ్ దూబె (34*; 11 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్స్‌లు) దూకుడుగా ఆడినా అప్పటికే రాజస్థాన్ ఓటమి ఖరారైపోయింది. హైదరాబాద్ బౌలర్లలో సిమర్‌జిత్ సింగ్ 2, హర్షల్ పటేల్ 2, మహ్మద్ షమి, ఆడమ్ జంపా ఒక్కో వికెట్ పడగొట్టారు. హైదరాబాద్ బ్యాటర్లలో ట్రావిస్ హెడ్ (67; 31 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్స్‌లు) విధ్వంసం సృష్టించగా.. తర్వాత వచ్చిన ఇషాన్ కిషన్ (106*; 47 బంతుల్లో 11 ఫోర్లు, 6 సిక్స్‌లు) ఉప్పెనలా విరుచుకుపడ్డాడు. హెడ్ 21 బంతుల్లో హాఫ్ సెంచరీ చేయగా.. ఇషాన్ 45 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. హెన్రిచ్ క్లాసెన్ (34; 14 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్), నితీశ్ కుమార్ రెడ్డి (30; 15 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్), అభిషేక్ శర్మ (24; 11 బంతుల్లో 5 ఫోర్లు) కూడా క్రీజులో ఉన్నంతసేపు మెరుపులు మెరిపించారు. రాజస్థాన్ బౌలర్లలో తుషార్ దేశ్‌పాండే 3, మహీశ్ తీక్షణ 2, సందీప్ శర్మ ఒక వికెట్ పడగొట్టారు. జోఫ్రా ఆర్చర్ నాలుగు ఓవర్లలో ఏకంగా 76 రన్స్ ఇచ్చాడు. ఈ క్రమంలోనే ఐపీఎల్‌లో చరిత్రలో అత్యధిక పరుగులు ఇచ్చిన బౌలర్‌గా చెత్త రికార్డు మూటగట్టుకున్నాడు.

**ఉప్పల్ స్టేడియంలో ఫ్యాన్స్ హంగామా**

సన్‌రైజర్స్ హైదరాబాద్ రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్‌ను చూడడానికి క్రికెట్ ఫ్యాన్స్ ఉప్పల్ స్టేడియం వద్దకు భారీగా చేరుకున్నారు. క్రికెట్ ఫ్యాన్స్ తో స్టేడియం పరిసరాలు సందడిగా మారాయి. పలువురు ఆరెంజ్ జెర్సీలతో వచ్చి హైదరాబాద్ టీమ్‌పై తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. సినీ హీరో వెంకటేశ్ తో పాటు పలువురు సినీ సెలబ్రిటీలు మ్యాచ్ ను చూసేందుకు వచ్చారు.

## ఆర్థిక సంబంధాల్లో వాణిజ్య ఒప్పందాలే కీలకం

- ఐరోపా సమాఖ్య, యూకే, అమెరికాతో
- ద్వైపాక్షిక ఒప్పందాలపై చర్చలు జరుపుతున్నాం
- విదేశాంగశాఖ మంత్రి జైశంకర్



**చట్టం ,ఢిల్లీ:** వాణిజ్య ఒప్పందాలకు ప్రస్తుత కాలంలో అత్యంత ప్రాధాన్యం ఉందని విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ పేర్కొన్నారు. ఆదివారం ఓ మీడియా సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ కామెంట్స్ చేశారు. 'అంతర్జాతీయ ఆర్థిక సంబంధాల్లో వాణిజ్య ఒప్పందాలు అత్యంత కీలకమైనవి. ప్రస్తుత కాలంలో వీటి ప్రాధాన్యం బాగా పెరిగిపోయింది. ఈ వాస్తవాన్ని భారత్ గుర్తించాలి. ప్రస్తుతం మనం మూడు అత్యంత కీలక వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరుపుతున్నాం. ఐరోపా సమాఖ్య, యూకేతో ఎఫ్‌టీఏ, అమెరికాతో ద్వైపాక్షిక ఒప్పందంపై చర్చలు జరుపుతున్నాం. ఈ వారమే న్యూజిలాండ్‌తో కూడా వాణిజ్య ఒప్పందంపై చర్చలను ప్రారంభించాము. మరికొన్ని కూడా ప్రాసెస్‌లో ఉన్నాయి'అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. అలాంటి ప్రయత్నాలను మనం అభినందించాలని జైశంకర్ పేర్కొన్నారు. ఈ క్రమంలో వాటి నుంచి వచ్చే లాభాలను జాగ్రత్తగా బేరీజు వేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. చర్యలు తీసుకోవడం.. తీసుకోకపోవడంలో ప్రయోజనాలను లెక్కలేసుకోవాలన్నారు. సున్నితమైన టెక్నాలజీ విషయంలో అటువంటి ఒప్పందాలతో ఇరు పక్షాలకు ప్రయోజనాలు లభించే అవకాశం ఉందని చెప్పారు. భారత్ ప్రయోజనాలకే తొలి ప్రాధాన్యం అనే విధానానికి ఇక నుంచి అనుసరిస్తామని జైశంకర్ వెల్లడించారు. గతంలో చాలా వరకు ఆసియాన్ దేశాలతోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకొన్నట్లు వెల్లడించారు. ఈ దేశాలతో వాణిజ్యం పోటాపోటీగా జరిగిందని.. కానీ, గల్ఫ్, పశ్చిమ దేశాలతో చేసుకొన్న ఒప్పందాల్లో మాత్రం మిగులు సాధించినట్లు వెల్లడించారు. ప్రతీకార సుంకాల అమలుకు డెడ్‌లైన్ దగ్గరపడేకొద్దీ భారత ప్రభుత్వం వాణిజ్య ఒప్పందంపై చర్చలను వేగవంతం చేస్తోంది.

## గాంధేయ వాది పసల కృష్ణభారతి కన్నుమూత

**చట్టం , హైదరాబాద్:** గాంధేయ వాది, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబానికి చెందిన పసల కృష్ణభారతి (92) ఆదివారం తెల్లవారుజామున హైదరాబాద్ స్నేహపురి కాలనీలోని స్వగృహంలో కన్నుమూశారు. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు పసల కృష్ణమూర్తి అంజలక్ష్మి దంపతుల రెండో కుమార్తె కృష్ణభారతి. జీవితాంతం గాంధేయవాదిగా ఉంటూ, గాంధీజీ ప్రవచించిన విలువలతోనే జీవించారు. పలు విద్యాసంస్థలకు నిధులు అందించారు. దళితుల్లో విద్యావ్యాప్తికి కృషిచేశారు. గోశాలలకు విరాళాలు సమకూర్చారు. అవివాహితగా ఉన్న కృష్ణభారతికి నలుగురు అన్నదమ్ములు, ముగ్గురు అక్కచెల్లెళ్లు. 2022 జులైలో భీమవరంలో జరిగిన అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో కృష్ణభారతిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సత్కరించారు. ఆమెకు పాదాభివందనం చేసి ఆశీస్సులు తీసుకున్నారు. పసల కృష్ణభారతి మృతి పట్ల ఏపీ సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె మరణవార్త తెలిసి ఎంతో బాధపడ్డానని తెలిపారు.



## చెన్నై.. ఆరంభం అదిరెన్





- ముంబయిపై 4 వికెట్ల తేడాతో గెలుపు

**చట్టం , స్పోర్ట్స్:** ఐపీఎల్ 2025లో చెన్నై సూపర్ కింగ్స్ బోణీ కొట్టింది. ఆదివారం చెపాక్ స్టేడియంలో ముంబయి ఇండియన్స్ తో జరిగిన మ్యాచ్‌లో 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. 156 పరుగుల టార్గెట్ తో బ్యాటింగ్‌కు దిగిన చెన్నై 19.1 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. రుతురాజ్ గైక్వాడ్ (53; 26 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లు), రచిన్ రవీంద్ర (65*: 45 బంతుల్లో 4 సిక్స్‌లు, 2 ఫోర్లు) హాఫ్ సెంచరీలతో చెలరేగారు. రాహుల్ త్రిపాఠి (2), శివమ్ దూబె (9), దీపక్ హుడా (3) విఫలమయ్యారు. ముంబయి బౌలర్లలో అరంగేట్ర ఆటగాడు విఘ్నేశ్ పుతూర్ (3/32) ఆకట్టుకున్నాడు. దీపక్ చాహర్, విల్ జాక్స్ తలో వికెట్ తీశారు. తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబయి.. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 155 పరుగులు చేసింది. తిలక్ వర్మ (31; 25 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) టాప్ స్కోరర్. సూర్యకుమార్ యాదవ్ (29; 26 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) ఫర్వాలేదనిపించాడు. రోహిత్ శర్మ డకౌటవ్వగా.. నమన్ ధీర్ (17), రియాన్ రికెల్‌టన్ (13), విల్ జాక్స్ (11), రాబిన్ మింజ్ (3), మిచెల్ శాంట్నర్ (11) పరుగులు చేశారు. చివర్లో దీపక్ చాహర్ (28; 15 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) పోరాడటంతో ముంబయి స్కోరు 150 దాటింది. 36 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయిన ముంబయిని తిలక్, సూర్యకుమార్ ఆదుకున్నారు. ఈ జోడీ నాలుగో వికెట్‌కు 51 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. తర్వాత ముంబయి వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయింది. సీఎస్కే బౌలర్లలో నూర్ అహ్మద్ 4, ఖలీల్ అహ్మద్ 3, రవిచంద్రన్ అశ్విన్, నాథన్‌ఎల్లిస్ తలో వికెట్ పడగొట్టారు.

# ఘనంగా ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ నగరి ప్రీతం జన్మదిన వేడుకలు...

- **కేక్ కట్ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించిన మండల కాంగ్రెస్ నాయకులు...**



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** చిన్నకోదూరు మండల కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, ఎస్సీ సెల్ నాయకులు నముండ్ల వినోద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించరు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ పాల్గొని మండల కార్యకర్తలు, నాయకుల మధ్య కేక్ కోసి సంబరాలు జరుపుకున్నారు అనంతరం స్థానిక రేణుక ఎల్లమ్మ ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి కరుణ కటాక్షలు మా నాయకుడు నగరి గారి ప్రీతం గారి పై ఉండాలని పది కాలల పాటు ఆయు రారోగ్యాలతో చల్లగా ఉండాలని అమ్మ వారిని మనస్పూర్తిగా కోరుకున్నట్లు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ చరిత్ర లో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా మాదిగ కులాల అభివృద్ధి కై sc వర్గీకరణ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ కి సీఎం రేవంత్ రెడ్డీ కి దక్కుతుందన్నారు, అంతేకాకుండా వర్గీకరణ కోసం, జాతి కోసం నిరంతర పోరాటం చేసిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం కు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సందబోయిన పర్శరం, వికలాంగుల విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగిరాల రాజు, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి, ఫిషర్మెన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట్, యూత్ కాంగ్రెస్ మండల ఉప అధ్యక్షులు ఉడుత ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల మాజి వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, నాయకులు కొమ్ము రాజు, శ్రీకాంత్, కర్రే మధు, గుడిమల్ల మల్లేశం, కొమ్ము చిన్న రాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ మున్సిపల్ చైర్మన్



**చట్టం ఎల్లారెడ్డి:** ఎల్లారెడ్డి మండలంలోని మల్లయ్యపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ ఏముల బుచ్చయ్య కుమార్తె మహేశ్వరి వివాహం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకలో ఆహ్వానం మేరకు మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మండలంలోని జంగమయ్యపల్లి గ్రామానికి చెందిన శేరి లక్ష్మిఅంజయ్య కుమారుడు శేరి వీరేశం వివాహ వేడుక ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని VKV కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకలో మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామ్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, చిరు కానుక అందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. వీరితో పాటు మాజీ జడ్పీటీసీ సామెల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ గౌడ్, మాజీ సొసైటీ చైర్మన్ బోండ్ల సాయిలు, మత్తమాల సొసైటీ వైస్ చైర్మన్ పద్మారావు, మాజీ ఎంపీపీ బిట్ల మురళి, అడవి లింగాల శ్రీనివాస్ రెడ్డి, బిక్కనూరు అమృతరావు, అంజయ్య, రవి తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే మదన్ మోహన్ చొరవతో



**చట్టం ఎల్లారెడ్డి :** ఎల్లారెడ్డి నియోజకవర్గం నాగిరెడ్డిపేట్ మండలంలోని మెల్లకుంట తండా గ్రామంలో 15 లక్షల NREGS నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అడిగిన వెంటనే నూతన సీసీ రోడ్డు కోసం 15 లక్షల నిధులు విడుదల చేసిన ఎమ్మెల్యే మదన్మోహన్ పట్ల మెల్ల కుంట తండావాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగ తండ వాసులు మాట్లాడుతూ మెల్ల కుంట తండా గ్రామానికి సీసీ రోడ్లు మంజూరు చేసిన ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ కి గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వాసురం, మాజీ ఉప సర్పంచ్ నవీన్, గ్రామ అధ్యక్షుడు రామవత్ వాసురం, గ్రామ మహిళా అధ్యక్షురాలు అంగోత్ స్వప్న, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు వర్జ్యనాయక్, సొసైటీ డైరెక్టర్ హన్మనాయక్, లకవత్ వసూరం, చిన్య, రూప్సింగ్, దూప్యా, దేవి, బాబీ, శంకర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ 94వ వర్ధంతి



**చట్టం నవీపేట్ :** జనవిక సేవ సంస్థ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా బస్టాండ్ వద్ద ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ స్వతంత్రం కోసం బ్రిటిష్ వాళ్ళతో అనేక పోరాటాలు చేసిన యోధుడు భగత్ సింగ్ అని అన్నారు. యువత ఆయన చూపిన బాటలో నడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జన వికాస్ సేవా సంస్థ అధ్యక్షులు తెడ్డు పోశెట్టి, దొంత ప్రవీణ్, సూరిబాబు, చరణ్ సింగ్, ఫకీరా, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ కు పాలాభిషేకం




**చట్టం, జహీరాబాద్:** జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఉల్లాస్ మాదిగ ఆధ్వర్యంలోఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించిన నేపథ్యంలో ఆదివారం జహీరాబాద్ మండలం ఖాసీంపూర్ గ్రామంలో అంబేద్కర్ పూలమాలలు వేసి డప్పులతో ర్యాలీగా గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద ఉద్యమ నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ శ్రేణులు బాణాసంచా పేల్చి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు అబ్రహం మాదిగ మాట్లాడుతూ, మూడు దశాబ్దాల ఉద్యమ ప్రస్థానంలో మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేసి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సాధించడం హర్షనీయమన్నారు. ముప్పై ఏళ్లుగా ఉద్యమాన్ని నడిపిన అలిసిపోని నాయకుడు మందకృష్ణ మాదిగ అని కొనియాడారు. మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో ఆయన చెప్పిన మాటను శాసనంగా భావించి నిర్విరామంగా పోరాటం చేసిన ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల కార్యకర్తలందరికీ అభినందనలు తెలియజేస్తూ, దండోరా ఉద్యమం ఒక చారిత్రాత్మక విజయాన్ని సాధించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల అధ్యక్షులు టింకు మాదిగ, సుకుమార్ మాదిగ జహీరాబాద్ మండల ప్రధాన కార్యదర్శి, పవన్, పక్షిరాజు, లాజర్, శ్రీనివాస్, రవి, దిలీప్, విజయమ్మ, నాగమ్మ, శకుంతలమ్మ, లలితమ్మ, చంద్రమ్మ రామప్ప, శ్రీకాంత్, నాగరాజ్, నర్సింలు, అనిల్, చంటి, రాజు, శ్రీనివాస్, సునీల్, ప్రభాకర్, సుధాకర్, నర్సింలు, మోజేష్ అశోక్, రవి, గోపాల్, సీమోన్ మాదిగలు తదితరులు పాల్గొన్నారు.

# దీపు మరణానికి కారణమైన దుర్గాప్రసాద్ ని చట్టపరంగా శిక్షించాలి

- **ప్రభుత్వాధికారులు, రాజకీయ నాయకులు స్పందించాలి**
- **సమాజంలో ట్రాన్స్ జెండర్ ( హిజ్రా)లకు చట్టపరమైన హక్కులు కల్పించలి**
- **ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి**
- **ట్రాంజెండర్( హిజ్రా ) వికారాబాద్ జిల్లా అధ్యక్షురాలు రమ్యశ్రీ**
- **ఉపాధ్యక్షురాలు అక్షయ ప్రిన్స్**




**చట్టం, వికారాబాద్ ప్రతినిధి :** ఈనెల 19వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనకాపల్లిలో దీపు అనే ట్రాన్స్ జెండర్ ( హిజ్రా ) హత్యకు గురైన సంఘటనను ఉద్దేశించి వికారాబాద్ జిల్లా ట్రాన్స్ జెండర్( హిజ్రా ) కమ్యూనిటీ అధ్యక్షురాలు రమ్యశ్రీ, ఉపాధ్యక్షురాలు అక్షయ ప్రిన్సి ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలో నిరసన వ్యక్తం చేశారు. వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బిజేఆర్ చౌరస్తా నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు నిరసనతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ చౌరస్తా వద్ద వికారాబాద్ జిల్లా అధ్యక్షురాలు రమ్యశ్రీ, ఉపాధ్యక్షురాలు అక్షయ ప్రిన్సి మాట్లాడుతూ... సాధారణ బ్రతుకులో నుంచి ట్రాన్స్ జెండర్ ( హిజ్రా )గా మారి అనేక కష్టాలు, అవమానాలు పడుతూ సమాజంలో బ్రతుకుతున్న మా బ్రతుకుల్లోకి ఆస్తి కోసం ప్రేమ పేరుతో మోసగించి చివరికి కొందరు మమ్మల్ని కడతేర్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాన్స్ జెండర్స్ ( హిజ్రా ) వీరికి ఎలాంటి బ్యాగ్రౌండ్ ఉండదని ఎన్నుకొని ఆస్తి చేజిక్కించుకున్న తర్వాత హత్య చేయడం జరుగుతుందని, ఈ విధంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనకాపల్లిలో దీపును దుర్గాప్రసాద్ అలియాస్ బన్నీ హత్య చేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు మరొకసారి జరగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. దీపును ప్రేమ పేరుతో మోసం చేసి ఈనెల 19వ తేదీన దుర్గాప్రసాద్, అలియాస్ బన్నీ హత్య చేయడం జరిగిందని పేర్కొన్నారు.

**దీపును మూడు పాట్లుగా చేసిన దుర్గాప్రసాద్**

దీపు అనే ట్రాన్స్ జెండర్ ను ( హిజ్రా ) దుర్గాప్రసాద్ అలియాస్ బన్నీ మూడు పాట్లుగా వాడిని విడగొట్టడం జరిగిందన్నారు. దీపు శరీరంలో తలభాగం వేరుచేసి, మొండెము, కాళ్లు చేతులను వేరు చేయడం జరిగిందన్నారు. ట్రాన్స్ జెండర్(హిజ్రా )పై జరిగిన ఈ హత్యను గురించి ఇప్పటివరకు ఏ ఒక్క ప్రభుత్వ అధికారి గానీ రాజకీయ నాయకులు గానీ స్పందించకపోవడం విడ్డూరమన్నారు. సమాజంలో మా బ్రతుకులు అంతంత మాత్రమే ఉన్నా కానీ ఇలాంటి హత్యలు జరుగుతున్న సమయంలో ఏ ఒక్కరు కూడా స్పందించకపోవడం చాలా బాధాకరమైన విషయమని పేర్కొన్నారు. ఈ సమాజంలో ప్రతి ఒక్కరికి హక్కులు ఉన్నాయి, జంతువులకు కూడా హక్కులు ఉన్నాయి క్రాస్ జెండర్ ( హిజ్రా )లకు లేకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. పవన్ కళ్యాణ్ జనసేన లో క్రాస్ జెండర్స్ ( హిజ్రా ) ఎంతగానో పనిచేసిన వారు ఇంతవరకు స్పందించకపోవడం విడ్డూరమని ఆవేదన వ్యక్తం చేశారు.

**తల్లిదండ్రులను పోషించుకోవడం కోసమే దీపు ట్రాన్స్ జెండర్ ( హిజ్రా )గా మారాడు**

దీపు తన తల్లిదండ్రులను పోషించుకోవడం కోసం హిజ్రాగా మారవలసి వచ్చిందని అన్నారు. ఈ హత్యతో వారి కుటుంబం పడవలసిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. దీపు హత్యకు గురి కావడం వారి కుటుంబ బాధ్యత ఇప్పుడు ఎవరు తీసుకోవాలని ప్రశ్నించారు. ఇది ఎవరు కూడా జీర్ణించుకోలేని పరిస్థితి అని పేర్కొన్నారు. 8 సంవత్సరాల క్రితం ట్రాన్స్ జెండర్ ( హిజ్రా )కు ఇలాంటి సంఘటననే జరిగిందని అన్నారు. మద్యం మత్తులో హత్య చేసిన గాని కేసుకు సంబంధించి ఇప్పటివరకు ఎవరు కూడా ఎలాంటి చర్యలు తీసుకున్నారు అయోమయ స్థితిలో ఉన్నామని అన్నారు. సొసైటీలో మనుషులందరి మధ్యమ ఉనికిని కాపాడుకోవడానికి మేము ఎంత అనుభవిస్తున్నాము చెప్పలేనిదని అన్నారు. ఒక ఆడపిల్లకు ఇలాంటి పరిస్థితి జరిగితే ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు అందించి న్యాయం జరిగేంతవరకు పోరాటాలు చేస్తారు కానీ ట్రాన్స్ జెండర్( హిజ్రా) ఇలాంటి సంఘటన జరిగితే స్పందిస్తాలేదో అర్థం కావడం లేదు అన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ట్రాన్స్ జెండర్స్ (హిజ్రా)లకోసం చట్టాలను అమలు చేయాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు, నాయకులు స్పందించి దీపును హత్య చేసిన దుర్గాప్రసాద్ అలియాస్ బండికి శిక్ష పడేంతవరకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంధ్య, కావ్య, వికారాబాద్ మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ట్రాన్స్ జెండర్స్ (హిజ్రా ) తదితరులు పాల్గొన్నారు.

# యువత భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలి

- **ఘనంగా 94వ వర్ధంతి వారోత్సవాలను జయప్రదం చేయండి**
- **ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(PDSU)**




**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** భారతదేశ స్వేచ్ఛ, స్వాతంత్రం కోసం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి ఉరికొయ్యలను ముద్దాడిన విప్లవ వీరుడు భగత్ సింగ్ 94వ వర్ధంతి వారోత్సవాలను మార్చి 23 నుండి 30 వరకు జరపాలని, నిర్మల్ జిల్లా కేంద్రంలోని stబాలుర కళాశాల హాస్టల్ వసతి గృహంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల లేసి నీవల్ల అర్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు నిర్మల్ జిల్లా అధ్యక్షులు సింగారి వెంకటేష్ మాట్లాడుతూ... మన దేశ భవిష్యత్తును కాపాడుకోవడం కోసం దేశంలో ఉన్న విద్యార్థులు, యువకులు విప్లవ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల పోరాట స్ఫూర్తితో దేశవ్యాప్తంగా మరో స్వతంత్ర పోరాటానికి యువతీ, యువకులు, ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ మతోన్మాద ఫాసిస్టు భావజాలాన్ని ప్రతి మనిషిలో చొప్పించడం కోసం బలవంతపు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. మతోన్మాద ఫాసిస్టు భావజాలానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న ప్రతి మనిషిని అణచివేస్తున్నారు. దేశంలో ప్రజలను కాపాడాల్సిన ప్రభుత్వాలు, పాలకులు, రక్షణ బలగాలు నక్సలిజం పేరుతో ప్రజలను, ఆదివాసీలను, విద్యార్థులను, యువకులను, మేధావులను సైతం సంవత్సరాల తరబడి జైల్లో నిర్బంధిస్తూ, బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో నిత్యం మరణ హోమాన్ని కొనసాగిస్తున్నారు. ఈ మతోన్మాద ఫాసిస్టు బిజెపి ప్రభుత్వం, మోడీ అమిత్ షా ద్వయం సాగిస్తున్న మారణకాండ కు వ్యతిరేకంగా దేశ ప్రజలందరూ భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో ఈ దోపిడీ వ్యవస్థను కూల్చివేయడానికి సిద్ధపడాలని అన్నారు. అదే పోరాట స్ఫూర్తితో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 94వ వర్ధంతి వారోత్సవాలను ఈ నెల 23 నుండి 30 వరకు గ్రామ గ్రామాన జరపాలని భగత్ సింగ్ అందించిన వారసత్వంలో దేశ రక్షణకై పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకులు తరుణ్, సంతోష్, ఆదికేశవ, రామ నాయుడు, కళ్యాణ్, కిషోర్, శివ, సురేష్, వెంకటేష్ పిడి ఎస్ యు జిల్లా అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా శ్రీ మేధా డిజీ స్కూల్ వార్షికోత్సవం





- **ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి**

**చట్టం, హయత్ నగర్:** హయత్ నగర్ మిధానీ కాలనీలోని శ్రీ మేధా డిజీ స్కూల్ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, అక్షదీప్ జూనియర్ కాలేజీల చైర్మన్ మహమ్మద్ అక్రమ్ అలీ, తెలంగాణ ఎఫ్.సి.ఐ మెంబర్ కే నెహ్రూ నాయక్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ..లక్షలకు లక్షలు ఫీజులు తీసుకుంటున్న ప్రైవేట్ విద్యా సంస్థలతో పోటీపడుతూ, పేద మధ్యతరగతి పిల్లలను దృష్టిలో ఉంచుకొని కాలనీ వాసులకు అతి సమీపంలో స్కూల్ ఏర్పాటు చేసి తక్కువ ఫీజుతో విద్యార్థులకు విద్యను అందిస్తున్న శ్రీ మేధా డిజీ స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. అదేవిధంగా పిల్లలకు కేవలం విద్యలోనే కాకుండా ఇలాంటి ఆన్యువల్ డే, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు సైన్స్ ఫెయిర్లు నిర్వహించడం వల్ల పిల్లలలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించవచ్చని వారు తెలిపారు. అనంతరం పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు వారు సర్టిఫికెట్లతో పాటు మొమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ వంశీ, అకాడమిక్ డైరెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ..తమ పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధన మాత్రమే కాకుండా ఇతర యాక్టివిటీస్ తో పాటు నైతిక విలువలు నేర్పిస్తున్నామన్నారు. విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే అత్యుత్తమ విద్యను అందిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలబడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, పాఠశాల టీచర్లు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జై బాబు జై భీమ్ జై సవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- **మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్**



**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని హోటల్ మారుతి ఇన్ మంజులాపూర్ రోడ్ లో ఏఐసీసీ మరియు పీసీసీ ఆదేశానుసారం "జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్" కార్యక్రమం సోమవారం మధ్యాహ్నం 3:00 గంటలకు నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమానికి తెలంగాణా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్, పీసీసీ పరిశీలకులు యూసుఫ్ జాహి, సి హెచ్ రామ్ భూపాల్ హాజరవుతారు. కాబట్టి ముధోల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, గ్రంథాలయ, యువజన, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు, పట్టణ అధ్యక్షులు, ఆలయ కమిటీ చైర్మన్ లు ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాజరుకాగలరు. హోటల్ మారుతి ఇన్మూడు గంటలకు ముఖ్య కార్యక్రమము ఉంటుందని అన్నారు. ``మధ్యాహ్నం 2:00PM భోజన అనంతరం 3:00 గంటలకు కార్యక్రమం ప్రారంభం అవుతుందని ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ్ రావు పటేల్ ఒక ప్రకటనలో తెలిపారు.

# వైభవంగా మల్లన్న జాతర..



**చట్టం శంషాబాద్ :** శంషాబాద్ మండల పరిధిలోని అమిద్ ల్లానగర్ గ్రామంలో ఆదివారం గ్రామ మాజీ సర్పంచ్ సతీష్ యాదవ్, ఆధ్వర్యంలో మల్లన్న జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మల్లికార్జున స్వామి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం డప్పు చప్పుళ్ళు, శివసత్తుల, పూనకాలు, పోతరాజుల విన్యాసాల నడుమ గ్రామ మహిళలు బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి స్వామివారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సతీష్ యాదవ్, సత్యనారాయణ, మల్లేష్, సురేందర్, సత్తయ్య, వెంకటేష్ యాదయ్య రాజు, మౌనిక, ప్రమీల, కొమిరెడ్డి, మాధవి, కలిముదిన్, శారద, గ్రామ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డ్రంకన్ డ్రైవ్ లో 50 మందికి జరిమానా...

- **41 మందికి జైలు శిక్షలు, జరిమానాలు**
- **వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్.**



**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు 14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 91మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు శనివారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా 50 మంది మందుబాబులకు జరిమాన 41 మందికి జైలు శిక్షలు (ఇద్దరికి 07 రోజులు జైలు శిక్ష,07 గురికి మూడు రోజులు జైలు శిక్ష,05 గురికి ఐదు రోజులు జైలు శిక్ష,27 మందికి రెండు రోజుల జైలు శిక్ష మొత్తంగా (1,99,600/ రూపాయల) జరిమానా విధిస్తు వేములవాడ JFCM మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఎస్.ఐ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ.. ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని, ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ



**చట్టం, లోకేశ్వరం :** మూడు దశాబ్దాల ఎస్సీ వర్గీకరణ పోరాటం మందకృష్ణ మాదిగ అకుంఠిత దీక్షతో పోరాటం కొనసాగిస్తూ మాదిగ జాతి భవిష్యత్ తరాలకు చిరుకానుకగా మిగిలాడు అన్నారు. నిర్మల్ జిల్లా తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కల్లెడ సాయి మాదిగ అని తెలిపారు. మందకృష్ణ మాదిగ సుదీర్ఘ కాలం మడమ తిప్పకుండా రాజీలేని పోరాటం చేయడం వలన నేడు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని ఎమ్మార్పీఎస్ నిర్మల్ జిల్లా అధికార ప్రతినిధి కల్లెడ సాయి మాదిగ అన్నారు. లోకేశ్వరం మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందడాన్ని స్వాగతిస్తూ ఎమ్మార్పీఎస్ ఎంపీఎస్ ఎంఎస్ అనుబంధ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సమన్వయ నిర్వహించిన కల్లెడ సాయి మాదిగ, నిర్మల్ జిల్లా అధికార ప్రతినిధి.. లోకేశ్వరం మండల అధ్యక్షులు రాకేష్ మాదిగ.. ఉపాధ్యక్షులు రమేష్ మాదిగ... ఈ కార్యక్రమంలో కల్లెడ సాయి మాదిగ మాట్లాడుతూ "మంద కృష్ణ మాదిగ లేకుంటే ఎస్సీ వర్గీకరణ పోరాటం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందడం ద్వారా 70 ఏళ్ల మాదిగల కల నెరవేరిందని అన్నారు. డా.అంబేద్కర్ దళితులకు రిజర్వేషన్లు అందిస్తే మంద కృష్ణ మాదిగ ఆ రిజర్వేషన్లను దళితుల్లోని అన్ని కులాలకు అందిస్తున్నారని అన్నారు. న్యాయమైన లక్ష్యం కోసం పోరాటం బలంగా చేస్తే ఏనాటికైనా విజయం వరిస్తుందని ఎమ్మార్పీఎస్ ఉద్యమం రుజువు చేస్తుందని అన్నారు. మాదిగ అమరుల త్యాగాలు ఉద్యమం లక్ష్యం వైపు సాగేలా నడిపించాయని, అమరులకు జోహార్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం సహకరించిన అన్ని పార్టీలకు వివిధ విద్యార్థి సంఘ నాయకులకు ప్రజాస్వామిక వాదులకు మద్దతు పలికిన సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లెడ సురేష్ మాదిగ, కల్లెడ ఎల్లన్న మాదిగ, కన్నన్న మాదిగ, భూమేష్ మాదిగ, సంజు మాదిగ, మురళి మాదిగ, మహేష్ మాదిగ, సాగర్ మాదిగ, చింటు మాదిగ, రాకేష్ మాదిగ, అరవింద్ మాదిగ, శ్రవణ్ మాదిగ, సుధీర్ మాదిగ, రజినీకాంత్ మాదిగ, సుజిన్ మాదిగ, ప్రశాంత్ మాదిగ, సాయికుమార్ మాదిగ, లోకేశ్వరం MRPS మోహన్, శ్రీకాంత్, MSP నాయకులు భోజన్న రవి, శ్రీను పోశెట్టి, డప్పు కళాకారులు కల్లెడ శ్రీను అబ్దుల్లాపూర్, ఇందూర్ రాజు. కనకపూర్ తదితరులు పాల్గొన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
@ChattamTV
సోమవారం
24.03.2025


# 72వ ప్రపంచ సుందరి పోటీలను వ్యతిరేకిద్దాం!

- అందాల పోటీలు మహిళా సాధికారతకు సంకేతమా!!
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల ఉద్ఘాటన



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** ప్రగతిశీల మహిళా సంఘం (POW) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో 72వ ప్రపంచ సుందరి అందాల పోటీలను వ్యతిరేకిస్తూ సుందరయ్య విజ్ఞాన కేంద్రం, షోయబ్ హాల్ లో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం రాష్ట్ర అధ్యక్షురాలు జి అనసూయ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా POW జాతీయ నాయకురాలు వి. సంధ్య మాట్లాడుతూ 'మిస్ వరల్డ్ ' ప్రపంచ సుందరి పోటీలను తెలంగాణ రాష్ట్రం, హైదరాబాదులో మే నెలలో జరపనున్నట్లు మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ నిర్వాహకులు ప్రకటించారు. మే 7న ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం మే 31న గ్రాండ్ ఫినాలేతో ముగుస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో ఈ వేడుకలు జరగడం సంతోషదాయకమని తెలంగాణ కళా సంస్కృతులు ప్రపంచానికి తెలియడానికి ఇది ఒక అవకాశమని మిస్ వరల్డ్ సీఈవో జూలియా మోర్లీ, తెలంగాణ ప్రభుత్వ పర్యాటక, సాంస్కృతిక వారసత్వ, యువ వ్యవహారాల శాఖ ముఖ్య కార్యదర్శి స్మిత సబర్వాల్ తో కలిసి ప్రకటించడాన్ని మహిళలందరూ వ్యతిరేకించాలని, పోటీలు జరగకుండా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. గతంలో 1996లో బెంగళూరులో, 2024లో ముంబైలో ప్రపంచ సుందరి పోటీలను నిర్వహించారు భారత్లో ఈ పోటీలు జరగడం ఇది మూడోసారి హైదరాబాదుకు ఉన్న చారిత్రక నేపథ్యం వల్లనే ఈ పోటీలకు వెదికగా ఎంపిక చేసినట్లు చెప్తున్నారు. ఇది తెలంగాణ పర్యాటక రంగానికి గొప్ప అవకాశమని తెలంగాణ ఆహారం, ఆతిథ్యం, పర్యాటకం చేనేత వస్త్రాలు పెట్టుబడులు ఇలా అన్ని రంగాలలో తెలంగాణ అభివృద్ధికి ఈ వేడుక ఒక అవకాశం అని స్మిత సబర్వాల్ చెప్పడం మహిళకు అవమానకరమని జాతీయ నాయకులు జి. ఝాన్సీ అన్నారు తెలంగాణ ప్రతిష్టను ఇనుమడింప చేయడానికి అనేక మార్గాలు ఉండగా మహిళలకు అవమానకరమైన అందాల పోటీలను ఎంచుకోడం సిగ్గుచేటని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మంగ అన్నారు. స్త్రీల శరీరాలను ప్రదర్శన వస్తువుగా మార్చి సామ్రాజ్యవాద మార్కెట్ కు ప్రయోజనాలు చేకూర్చే ఈ పోటీలకు హైదరాబాదు వేదిక కావడం అందరూ వ్యతిరేకించవల్సిన విషయం అని రాష్ట్ర అధ్యక్షులు జి. అనసూయ అన్నారు అనంతరం ఈ సమావేశంలో ఐద్వా అధ్యక్షులు అరుణ జ్యోతి, nfiw రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి, రచయిత్రులు కమల, బండారు విజయ, చైతన్య మహిళా సంఘం నాయకులు జయ, శ్రీదేవి తదితర మహిళా సంఘాల నేతలు పాల్గొని పోటీలను నిలిపివేసేంత వరకు ఉద్యమిద్దాం అని పిలుపునిచ్చారు ఇంకా, ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు శాంత, యశోద, శివాని, వర్షా భార్గవి, అంబిక, ఇప్టు అనురాధ జర్నలిస్టు సజయ, వసుంధర తదితరులు మాట్లాడుతూ పోటీలను అడ్డుకుందామని అందుకోసం ఐక్య ఉద్యమాన్ని నిర్మించాలనీ తెలియజేశారు. చివరగా, విద్యార్థి, యువజన సాంస్కృతిక సంఘాలతో కలిసివచ్చే అన్ని ప్రజాసంఘాలతో "మిస్ వరల్డ్ అందాల పోటీల వ్యతిరేక వేదిక" ను ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమించాలని సమావేశంలో తీర్మానించారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు విరుద్ధంగా మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేరకంగా తెలంగాణ ప్రాంతంలో నిర్వహిస్తున్న ఈ పోటీలను ఎట్టి పరిస్థితుల్లో జరగకుండా అడ్డుకుంటామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘాల నాయకులు ధృడంగా ప్రకటించారు.


## ఆహ్లాదంగా ఆత్మీయ సమ్మేళనం

- 43 సంవత్సరసాల తర్వాత కలిసిన ఎస్. ఎస్. సి బ్యాచ్




**చట్టం, బీబీపేట్ :** 198182 పదవ తరగతి బ్యాచ్ ఒకే పాఠశాలలో చదువుకున్న ఆ మిత్రులు 43 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకోవడంతో వారి ఉత్సహానికి అవధులు లేవు. ఒకరికొకరు ఆలింగం చేసుకోవడం , కుర్రాళ్ళగా డ్యాన్సులు చేయడం, ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకోవడంలో నిమగ్నమయ్యారు .1981 82 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బీబీపేట్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులతో కలిసి పండగ వాతావరణంలో గడుపుతూ గడిచిన తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకొని తమ తమ అనుభవాలను, అనుబంధాలు, యోగక్షేమాలు పరస్పరం పంచుకున్నారు. పాఠశాలలో జరిగిన సంఘటనలు, చిలిపి చేష్టలు, ఉపాధ్యాయుల బోధనా తీరు తెన్నులు తమదైన శైలిలో ఆవిష్కరించి సంతోషంతో ఊగిపోయారు. విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను ఆహ్వానించి సన్మానించారు. అనంతరం ఆటా పాటలతో ఆనందమైన క్షణాలు గడిపారు. ఈ బ్యాచ్ లోని మిత్రులు ఉన్నత స్థానంలో ఉన్నా స్థాయిని మరచి గంతులేయడం అందరినీ ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక పారిశ్రామిక వేత్త తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి పాల్గొనగా విశిష్ట అతిథిగా మూల రవీంద్రారెడ్డి హాజరవ్వగా స్థానిక ఉపాధ్యాయులు ఉప్పల అనంత కుమార్, సీనియర్ జర్నలిస్ట్ చింతకింది సిద్ధరాములు, సి రఘావీర్ తదితరులు పాల్గొన్నారు.

## యువత భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలి TGVP



**చట్టం, బోథ్:** అదిలాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బోథ్ నియోజకవర్గ కేంద్రంలో బోథ్ నియోజకవర్గ కో కన్వీనర్ ఉల్లెంగుల సతీష్ భారతదేశ స్వేచ్ఛ, స్వాతంత్రం కోసం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి ఉరికొయ్యలను ముద్దాడిన విప్లవ వీరుడు భగత్ సింగ్ 94వ వర్ధంతి బోథ్ లో భగత్ సింగ్ విగ్రహానికి ఆదివారం పూలమాలు అర్పించారు. ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ కో కన్వీనర్ ఉల్లెంగుల సతీష్ మాట్లాడుతూ... మన దేశ భవిష్యత్తును కాపాడుకోవడం కోసం దేశంలో ఉన్న విద్యార్థులు, యువకులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ పోరాట స్ఫూర్తితో దేశవ్యాప్తంగా మరో స్వతంత్ర పోరాటానికి యువతీ, యువకులు, ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ అందించిన దేశ రక్షణకై పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి పరిషత్ నాయకులు తరుణ్, సంతోష్, ఆదికేశవ, రామ నాయుడు, కళ్యాణ్, కిషోర్, శివ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**చట్ట, బోథ్ :** బోథ్, సొనల మండలాలకు 61 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్లు పనులు ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు జి. నగేష్ మంజూరు చేశారు. అట్టి పనులను అదివారం రోజు సొనల మండలంలోని పర్డి బి గ్రామ పంచాయతీ పరిధిలో 3లక్షల సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మండలానికి అంతటి నిధులను మంజూరు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ తొడసం బందు తొడసం లక్ష్మణ్, ఆత్రం గంగారాం, కారోబారి కైలాష్, మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు అందజేత



**చట్టం, నవీపేట్ :** మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు నవీన్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి చేతులు మీదుగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలకు 8 లక్ష రూపాయల చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. ఆస్పత్రిలో చికిత్స పొంది బాధలో ఉన్న కుటుంబాలకు ఈ చెక్కులు వారికి ఆసరాగా ఉంటాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పార్టీ అని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నవీపేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, నవిపేట్ టౌన్ ప్రెసిడెంట్ భగవాన్, మాజీ ఎంపీపీ రాజేందర్ గౌడ్, సీనియర్ నాయకులు బుడ్డా సంజీవరెడ్డి, మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లకు నిధులు మంజూరు

**చట్టం, కుబీర్ :** కుబీర్ మండల్ కస్రా గ్రామానికి ఎంజీఎంఆర్ ఈజిఎస్ నిధుల ద్వారా సీసీ నిధులు మంజూరైనట్లు భైంసా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ముధోల్ ఇంచార్జ్ బి నారాయణరావు పటేల్ కస్రా గ్రామానికి 2024 25 నుండి ఇప్పటి వరకు 15 లక్షల సీసీ రోడ్డు మంజూరి చేయించడం జరిగిందని తెలిపారు. భైంసా ముధోల్ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు శంకర్ చంద్ర ప్రొసీడింగ్ కాపీని అందజేశారు. ఈ కార్యక్రమంలో కుబీర్ మండల్ అధ్యక్షులు బషీర్ సీనియర్ నాయకులు బంక బాబు, కుబీర్ మండల్ జనరల్ సెక్రటరీ పి శివాజీ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోకుల్ పి దేవేందర్ జాడి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ నిధులు మంజూరు చేయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క ముధోల్ తాలూకా ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు బోస్లే నారాయణరావు పటేల్ కు కస్రా గ్రామ ప్రజలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు

## స్వతంత్ర యోధులకు విప్లవ జోహార్లు



- బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కడగడలాడిచ్చిన భగత్ సింగ్
- 94 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

**చట్ట వికారాబాద్ ప్రతినిధి :** భారత స్వాతంత్రోద్యమ విప్లవ వీర యువకిషోరాలు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లకు సామాజిక విప్లవ జోహార్లు... నవ్వుతూ ఉరికంబమెక్కి రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన యోధులారా మీకు ఇవే నా శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను. నేడు మహాయోధుల 94వ వర్ధంతి.వికారాబాద్ జిల్లా కేంద్రంలో నీ ఎన్టీఆర్ చౌరస్తా లో షహీద్ భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . దేశం కోసం ప్రాణాలు అర్పించిన యువ కిషోరులు భగత్ సింగ్, రాజు గురు, సుకదేవ్ లు భారత స్వాతంత్రోద్యమ విప్లవ జోహార్ల, నవ్వుతూ ఉరికంబమెక్కి రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన నీయోధులారా. మీకు ఇవే నా శ్రద్ధాంజలి ఘటిస్తున్నానని అన్నారు. నేడు మహాయోధుల 94వ వర్ధంతి ఎర్రజండ నాయకులు కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు. అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న దేశాన్ని నేడు పాలకులు మళ్ళీ బ్రిటీష్ తెల్లదొరల చేతిలో పెడుతున్నారని, అమెరికా సామ్రాజ్యవాద దేశాలకు తలోగి అడుగులకు మడుగులు ఒత్తుతున్న పాలకులు తయ్యారయ్యారు అన్నారు. దేశంలో ఉన్న పేదలకు, రైతులకు గిట్టుబాటు ధరలు లేవ్, కార్మికులకు ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనాలు లేవ్, లేబర్ కొడ్లను మారుస్తూ ఉన్న చట్టాలను అమలు చెయ్యకుండా హక్కులు అడుగుతున్న అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తు ఎక్కడికక్కడ నిర్బందిస్తున్నారు. దేశంలో మహిళలు యువకులు విద్యార్థులు కార్మికులు కర్షకులు నిరుద్యోగులు అన్ని వర్గాల ప్రజలు ప్రజాస్వామిక విలువలు హక్కులు కాపాడుకునేందుకు పోరాటాలకు కదలి రావాలని అన్నారు. అడుకుంటే వచ్చేది భిక్షం పోరాడితే వచ్చేది హక్కులు అన్నారు మనమందరం మతోన్మాదాన్నికి వ్యతిరేకంగా, కులోన్మడానికి వ్యతిరేకంగా, పోరాటాలు చెయ్యాలి. దేశభక్తి అంటే ఇతరులకు దుశించడము. ద్వేషించడం కాదు తేనె తిందిపైన కట్టుకునే బట్టాలపైన ఆంక్షలు విధించడం కాదు దేశభక్తి అంటే, దేశభక్తి అంటే దేశంలో పేదరికం నిర్మూలించబడాలీ, సామాజిక సమానత్వం కోసం పనిచేయాలి అందరికీ సమాన హక్కులు ఉండాలి. దీనికోసం పోరాడాలి దీనికోసం ప్రాణాలు అర్పించాలని అన్నారు. భగత్ సింగ్ అన్నారు. నేడు డిల్లీలో అధికారంలోకి వచ్చిన బీజేపీ నేతలు అసెంబ్లీలో భగత్ సింగ్ అంబేత్కర్ ఫోటోలు తీసేసి .బ్రిటీషోని బుట్లు నాకిన సావర్కర్ ఫోటోలు పెట్టడం చాలా దుర్మార్గం. అందుకే ప్రశ్నించేందుకు నేడు యువత ముందుకు రావాలి అన్ని రంగలో ముందుండాలి అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని, అమరవీరుల పోరాడి తెచ్చిన స్వాతంత్ర్యాన్ని భారత రాజ్యాంగాన్ని అందులో ఉన్న హక్కును కాపాడుకునేందుకు పోరాటాలకు సిద్ధం కావాలని కోరుతున్నాము. దేశంలో మతోన్మాదులు ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నవీన్ కుమార్, మహి నాయకులు జోగు లాలయ్య, శ్రీనివాస్, నాగారం మాణిక్యం, శంకర్, రాజు, శంకర్, సువాలి చందర్ నాయక్ రాజేందర్ కృష్ణ పాల్గొన్నారు.

## వ్యవసాయ భూముల దశలవారీగా అంతర్గత రోడ్ల నిర్మాణం

- పశువైద్యశాల భవన ప్రారంభించిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

**చట్టం, భైంసా :** గత పది సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలో పంట పొలాలకు వెళ్లే రహదారుల నిర్మాణానికి అప్పటి పాలకులు నిధులు మంజూరు చేయకపోవడంతో, రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. ఆదివారం భైంసా పట్టణంలోని కిసాన్ గల్లీలో 25 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన పశు వైద్యశాల భవనాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుతం రైతులు ట్రాక్టర్లు వాడుతున్న తరుణంలో పొలాలకు వెళ్లడానికి పానాజీ రోడ్ల నిర్మాణం అవసరమన్నారు. ఈ విషయంలో బి జె ఎల్ పి శాసనసభాపక్ష ఉపనేత పాయల శంకర్ అసెంబ్లీలో ప్రభుత్వ దృష్టికి తేవడం జరిగిందని, ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. అదేవిధంగా గత శుక్రవారం బిజెపి శాసనసభ్యలందరు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలవడం జరిగిందని, ఉపాధి హామీ పథకం కింద ఈ రోడ్ల నిర్మాణం మహారాష్ట్రలో జరిగిన విధంగా జరగాలని సూచించడం జరిగిందన్నారు. వెంటనే సీఎం అధికారులను ఆదేశించడం జరిగిందని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కింద పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో పెద్ద మొత్తంలో రోడ్ల నిర్మాణం చేపట్టడానికి పూనుకుందన్నారు. అదేవిధంగా పశు వైద్యధికారి విఠల్ పనితీరును అభినందించి, శాలువాతో సత్కరించారు. వచ్చే సంవత్సరం ఇక్కడే పది లక్షల రూపాయలతో రైతు శిక్షణా కేంద్రం కోసం భవనాన్ని నిర్మించనున్నట్లు చెప్పారు. కుబీర్, బాసర, కల్లూర్ లో పశువైద్యశాల భవనాల నిర్మాణానికి త్వరలో నిధులు మంజూరు చేస్తానని ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానన్నారు. అదేవిధంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బి గంగాధర్, స్థానిక నాయకులు గాలి రవి, పలు సమస్యలు తెలియజేయడంతో బాబుల్ గావ్, కమలాపూర్ వెళ్లే రోడ్డుకు త్వరలో నిధులు మంజూరు చేయించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్ జిల్లా పశు వైద్యాధికారి బాలిక్ హైమద్, డి.ఇ.రాజేందర్, మాజీ ఎంపీపీ అబ్దుల్ రజాక్,నాయకులు గాలి రవి భైంసా మండల బిజెపి అధ్యక్షురాలు సిరం సుష్మరెడ్డి, స్థానిక నాయకులు తాలోడ్ శ్రీనివాస్, రావుల పోశెట్టి, తుమ్మోల్ల దత్తాత్రి,రవి, కాసరోల్ల ప్రవీణ్, గాలి రాజు పాల్గొన్నారు.




## ఘనంగా సురభి నవీన్ కుమార్ పుట్టినరోజు వేడుకలు



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మేట్ పల్లి పట్టణంలో ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా మేట్ పల్లి పట్టణంలోని రాద్య బ్లడ్ బ్యాంక్ లో రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన మేట్ పల్లి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం ముఖ్య నాయకులు వివిధ హోదాల పాదాధికారులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** కరీంనగర్ లో జరిగిన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర కార్యనిర్వహక వర్గ సమావేశంలో ఇటీవల ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలుపొందిన మల్క కొమరయ్య కి తపస్ నిర్మల్ జిల్లా పక్షాన ఆదివారం సన్మానించడం జరిగింది. అనంతరం అపరిస్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికై చొరవ చూపాలని వినతి పత్రం అందజేశారు. ఇందులో తపస్ నిర్మల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నవీన్ కుమార్, సుదర్శన్, జిల్లా నాయకులు జి.రాజేశ్వర్, ఆర్.రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎన్ఆర్ఈజీఎస్ ద్వారా నాలుగు కోట్ల 39 లక్షల నిధులు మంజూరు

- ముధోల్ మాజీ విషసన సభ్యులు బోస్లే నారాయణ పటేల్



**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఎన్ఆర్ఈజీఎస్ కింద నిధులు మంజూరైనట్లు మాజీ ఎమ్మెల్యే నారాయణ్ రావు పటేల్ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క నేతృత్వంలో ఎంఎన్ఆర్ఇజిఎస్ 4.కోట్ల 39 లక్షల నిధులను విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం ముందుగా పార్టీ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి అనంతరం వారు మన నియోజకవర్గానికి ఎంత నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని వారి సమీక్షంలో తెలిపారు. ఈ సమావేశం భైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముధోల్ తాలూకా లోని 7 మండలాల్లో రాష్ట్ర ప్రభుత్వం మండలాల అబివృద్ధి కొరకు 4.కోట్ల 39లక్షల రూపాయలు నిధులు మంజూరు చెయ్యడం జరిగింది అని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ చేంద్రే మాట్లాడేరు గ్రామాలలో అబివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి ధనసురి అనసూయ సీతక్క ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ్ రావు పటేల్ కి మండలాల అధ్యక్షులు నాయకులు ప్రజలు ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమంలో భైంసా మండలం అధ్యక్షులు రామచంద్ర రెడ్డి, మరియు ముధోల్ మండలం అధ్యక్షులు గంగారెడ్డి, బాసర మండల సీనియర్ నాయకుడు జంగం రమేష్, రావుల శ్రీనివాస్, అష్ట తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ ఆదర్శాలు యువతకు మార్గదర్శకం.ఏఐఎస్ఎఫ్



**చట్టం షాద్ నగర్ ప్రతినిధి:** హైదరాబాద్ రాణిగంజ్ లోని భగత్ సింగ్ విగ్రహం వద్ద అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆకాష్ నాయక్ మాట్లాడుతూ... భగత్ సింగ్ భారత స్వాతంత్ర్య పోరాటంలో చిరస్మరణీయమైన విప్లవ వీరుడని కొనియాడారు.భగత్ సింగ్, యువకులలో జాతీయతా స్ఫూర్తిని రగిలించారని, ప్రస్తుత తరానికి ఆయన ఆలోచనలు ఎంతో అవసరమని తెలిపారు. చిన్న వయస్సులోనే జలియన్‌వాలాబాగ్ ఘటనకు చలించిపోయిన భగత్ సింగ్, బ్రిటిష్ పాలకుల దురాగతాలను సమర్థంగా ఎదిరించారని పేర్కొన్నారు. 23 ఏళ్లకే ప్రాణత్యాగం చేసి 'ఇంక్విలాబ్ జిందాబాద్' నినాదాన్ని ఈ ప్రపంచానికి పరిచయం చేశారని, ఆయన త్యాగం ఎన్నటికీ మరువలేనిదని వివరించారు.భగత్ సింగ్ ఆదర్శాలతో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఆకాష్ నాయక్ పిలుపునిచ్చారు. అంతేగాక, భగత్ సింగ్ కు భారతరత్న ప్రకటించాలని, ఆయన జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భగత్ సింగ్ స్ఫూర్తిని ప్రతి యువకుడు గుండెల్లో పదిలంగా ఉంచుకోవాలని, దేశ సేవలో తమ బాధ్యతను నెరవేర్చాలని ఆకాష్ నాయక్ పిలుపునిచ్చారు.

## కుబీర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని వెంటనే భర్తీ చేయాలి



**చట్టం, కుబీర్:** కుబీర్ మండల కేంద్రమైన కుబీర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని వెంటనే భర్తీ చేయాలని ఆదివారం కుబీర్ లో విలేకరల సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్నెల సతీష్ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు రాథోడ్ జైరాం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మైనార్టీ సెల్ అధ్యక్షులు జావీద్ ఖాన్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న మార్కెట్ చైర్మన్ పదవి ని భర్తీ చేయకుండా ఉండడంతో ఇక్కడి రైతులకు ఇబ్బందులు రావడం జరుగుతుంది. దింతో పార్టీకి గత కొన్ని సంవత్సరాలనుండి కష్టపడి పని చేసిన వారికి మాత్రమే మార్కెట్ పదవిని ఇవ్వాలని అన్నారు. అదే విదంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డ్ పై అనుచిత వాక్యలు చేయడం మరియు దిష్టిబొమ్మ లను దహనం చేసిన వారికి ఈ పదవి ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్దీ రోజుల్లోనే అన్ని గ్రామాలు అభివృది చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జావీద్ ఖాన్, జైరాం, వెన్నెల సతీష్, యువజన నాయకులు సూర్యావంశీ విలాస్ తదితరులు ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన పోచారం కాసుల బాల్ రాజ్



**చట్టం న్యూస్ మోస్రా /వర్ని :** ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బాన్సువాడ పట్టణ కేంద్రంలోని తన నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ, గ్రామీణ మండలాల కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ 55 చెక్కులను లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు. లబ్ధిదారుల వివరాలు బాన్సువాడ పట్టణంలోని 24 మంది లబ్ధిదారులకు రూ.24,02,784/ బాన్సువాడ గ్రామీణ మండలం 31 మంది లబ్ధిదారులకు రూ.31,03,596/ మొత్తం 55 లబ్ధిదారులకు రూ.55,06,380/ ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, బాన్సువాడ పట్టణ, గ్రామీణ మండలాల ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

# అకాల వర్షం వడగండ్ల వానతో దెబ్బతిన్న పంటలు

- పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి
- బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి డిమాండ్



**చట్టం, ముస్తాబాద్ :** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం బధనల్, వెంకట్రావుపల్లె గ్రామాల్లో శనివారం సాయంత్రం వడగళ్ల వాన కురిసి దెబ్బతిన్న పంట పొలాలను బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో పరిశీలించారు. బాధిత రైతులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ. సుమారు 500 ఎకరాల్లో వరి పంట దెబ్బతిందని వెంటనే రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం పంట నష్టం అంచనా వేశారు కాని, నష్టపరిహారం ఇవ్వలేదని ఆరోపించారు. గత ప్రభుత్వంలాగే ఈ ప్రభుత్వం కూడా ఫసల్ భీమా యోజన ఎందుకు అమలు చేయలేదని గోపి ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల అధ్యక్షుడు అంజా గౌడ్, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు రాజిరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మల్లారెడ్డి, ముస్తాబాద్ మండల ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరావు, సంతోష్ రెడ్డి మీస సంజీవ్, ఏళ్ల గిరిధర్, రెడ్డి శ్రీకాంత్ రమేష్ రెడ్డి, మేంగని మహేందర్, కార్తీక్ రెడ్డి కోలా కృష్ణ మరియు శంకర్ రెడ్డి, రాయం వెంకటేష్ బుచ్చెల్లి రాజయ్య కస్తూరి బాపిరెడ్డి, నల్ల గోపాల్, నల్ల తిరుపతి, గుడ్ల సురేష్, బొంగురం అజయ్, నల్ల రమేష్ చింతాకుల బాలమల్లు, దుబ్బాక గిరి, రాయం రాయమల్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది



**చట్టం ధర్పల్లి:** ఇటీవల ధర్పల్లి మండలంలో వడగండ్ల వాన కురిసి దాదాపు 300 ఎకరాల పైచిలుకు వరి, మామిడి ,పంటలు నష్టపోయిన నేపథ్యంలో ఆదివారం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి వాడి, మద్దుల తండా, ధర్పల్లి ,సీతయీపేట్, ఓన్నాజీపేట్, తదితర గ్రామాల్లో వడగండ్ల వానతో పంట నష్టపోయిన పొలాలను మామిడి తోటలను రైతులు, మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గత సంవత్సరం ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు 10, వేల చొప్పున కాంగ్రెస్ ప్రభుత్వం అందించిందని , రైతులు దిగాలు చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం అండగా ఉంటుందని, ఎమ్మెల్యే రైతులకు భరోసా కల్పించారు. ఈ విషయమై వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లామని ,సీఎం అందుబాటులో లేకపోవడంతో నిర్ణయం తీసుకోలేకపోయామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పంట నష్టపోయిన రైతుల జాబితాను సేకరించి పరిహారం అందించే ప్రక్రియను సీఎం ఆధ్వర్యంలో మొదలుపెట్టే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిన్న బాలరాజ్, అధికార ప్రతినిధి .సిహెచ్. నరసయ్య, సిహెచ్. శ్రీనివాస్, పుప్పాల సుభాష్, లోక్కిడి రాములు, రైతులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నిరంతరం విద్యుత్ సౌకర్యం కల్పించండి



**చట్టం, కుబీర్ :** నిర్మల్ జిల్లా సోనారి గ్రామానికి నిరంతరంగా విద్యుత్ సరఫరా జరిగేలా చూడలని సోనారి గ్రామానికి చెందిన రైతులు సోనారి సబ్ స్ట్రేషన్ ముందర ఆందోళన చేసి ధర్నా చేశారు. ఈ సందర్బంగా విద్యుత్ శాఖ ఏ ఈ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ ఆదివారం ఆందోళన చేశారు. గత 10సంవత్సరాల కాలంలో సబ్ స్ట్రేషన్ ఏర్పాటు చేసి గ్రామానికి 24గంటల పాటు నిరంతరంగా విద్యుత్ సౌకర్యం అందించేవారు. దింతో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్షంగా గత మూడు నెలల కిందట సోనారి గ్రామానికి ఉన్న సింగిల్ పేస్ లైన్ ను తొలగించి నిగ్వ గ్రామానికి పీడర్ కు కలపడంతో త్రీ పేస్ లైన్ మాత్రమే సరఫరా అవుతుందని ఆరోపించారు. దింతో మా గ్రామానికి సింగిల్ పేస్ లైన్ నిరంతరంగా సరఫరా కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారా.సబ్ స్ట్రేషన్ ఉన్న గ్రామానికి 24గంటల పాటు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయాలని నిబంధన ను తుంగలో తొక్కి ఇలా చేయడం విద్యుత్ శాఖ అధికారులు సరికారని పేర్కొన్నారు. తమ గ్రామానికి 24గంటలు విద్యుత్ సదుపాయం కల్పించాల్ని లేని యెడల సబ్ స్ట్రేషన్ ఎదుట నిరహర దీక్ష చేస్తామని హెచ్చరించారు. ఈ విషయం విద్యుత్ శాఖ ఏ ఈ ఆదిత్య కు చరవాణి ద్వారా గ్రామస్తులు, రైతులు సమాచారం అందించడం తో ఏ ఈ అందుబాటులో లేను రేపు ఉదయం గ్రామానికి వచ్చి సమస్యను పరిష్కృంచేలా కృషి చేస్తానని రైతులకు చెప్పడంతో ధర్నా విరమించారు. దింతో మూడు రోజుల్లో సెరపెల్లి హెచ్ నుంచి పీడర్ వేసి సోనారి కి మరియ మలేగాం గ్రామానికి మూడు రోజుల్లో మలేగాం గ్రామంలో ట్రాన్స్పర్ ఏర్పాటు చేసి సోనారికి సింగిల్ పేస్ అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, నారాయణ, నాగభూషణం, రైతులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు

## ఆన్లైన్ బెట్టింగ్లతో జీవితాలను పాడు చేసుకోవద్దు : సీఐ శ్రీనివాస్




**చట్టం, సిద్ధిపేట (దుబ్బాక) :** ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, యువత ఆన్లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్లకు బానిసలై, జీవితాలను పాడు చేసుకోవద్దని దుబ్బాక సీఐ పాలేపు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం సిద్ధిపేట జిల్లా దుబ్బాక సిఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతున్న నేటి తరుణంలో తేలికగా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే అత్యాశతో యువత ఆన్లైన్ బెట్టింగ్లకు పాల్పడి, అప్పులు చేసి, వారి జీవితాలను అర్ధాంతరంగా ముగించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం దేశంలో నడుస్తున్న ఐపీఎల్ సీజన్కు సంబంధించి మన ప్రాంతంలో ఎవరైనా యువకులు బెట్టింగ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, ఆన్లైన్ బెట్టింగ్లను ప్రోత్సహించిన వారిపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. అక్రమ బెట్టింగ్ యాప్ లను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. బెట్టింగ్లకు సంబంధించిన సమాచారము ఏదైనా ఉంటే తక్షణమే పోలీసులకు అందించాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. సైబర్ నేరాల పట్ల మహిళలు వృద్ధులు, చిన్నారులు మరింత అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలకు గురైన వారు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలన్నారు.

## భగత్ సింగ్ బాటలో నడవడమే ఆయనకు నిజమైన నివాళి



**చట్టం, నవీపేట్:** భగత్ సింగ్ బాటలో నడవడమే ఆయనకు నిజమైన నివాళి అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నాయక వాడి శ్రీనివాస్ అన్నారు. భగత్ సింగ్ 94 వ వర్ధంతి సందర్భంగా నవీపేట్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నాయక్ వాడి శ్రీనివాస్ మాట్లాడుతూ భగత్ సింగ్ 13వ ఏటనే స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని రష్యాలో ఎర్రజెండా ప్రభుత్వం రావడానికి చూసి మ్యాక్సీ జానికి ఆకర్షితుడై గద్దర్ పార్టీ లాంటి విప్లవ పార్టీలో పోరాటం చేసి సామ్రాజ్య వాద బ్రిటిష్ కు వ్యతిరేకంగా స్వాతంత్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న వీళ్లను ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం కాన్పూర్ మిరాట్ ఫేషవర్ కుట్ర కేసుల్లో పెట్టి నిర్ధాక్షణంగా 1931 మార్చి 23న ముగ్గురిని ఉరి తీయడం జరిగిందన్నారు. కానీ వారి ఆశయాలు ఇంకా కొనసాగుతున్నాయని ఇప్పటికీ 94 సంవత్సరాలు పూర్తయిన నిజంగా వారు బ్రతికి ఉన్నారని వారిని స్మరించుకుంటూ వారి బాటలోనే ప్రజా సమస్యలపై విప్లవ పోరాటం చేసిన నాడే వారికి నిజమైన నివాళులు అర్పించినట్లు అనివారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు మేకల ఆంజనేయులు, దేవేందర్ సింగ్, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఇఫ్తార్ విందు



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** బాన్సువాడ పట్టణంలో ముస్లిం సోదరులకు బిఆర్ఎస్ పార్టీ తరపున ఇఫ్తార్ విందు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బాజిరెడ్డి గోవర్ధన్ హాజరవుతున్నారని కావున బాన్సువాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మైనారిటీ సోదరులు.అధిక సంఖ్యలో పాల్గొని ఇఫ్తార్ విందును విజయవంతం చేయవలసిందిగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్ కోరారు

## యువ పారిశ్రామిక వేత్తలుగా మరాలనే వారు తరలిరండి



- డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి.
- మండలంలో యువత తరలిరండి.. సాయిల సత్యనారాయణ..

**చట్టం : జంగారెడ్డిగూడెం:** రేపు 25వ తేదీ మంగళ వారం రోజు జంగారెడ్డిగూడెం లోని సూర్య కల్యాణ మండపంలో జరిగే ప్రధానమంత్రి ఉపాధి కల్పనా అవగాహన కార్యక్రమం చింతలపూడి శాసనభ్యులు సొంగా రోషన్ కుమార్ నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న ఆసక్తి గల యువతీ యువకులు పెద్దఎత్తున రావాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా.దాసరి శ్యామ్ చంద్ర శేషు పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం జంగారెడ్డిగూడెం మండల టిడిపి అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ అధ్యక్షతన మండల కమిటీ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు మాట్లాడుతూ చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీన జంగారెడ్డిగూడెం లోని సూర్య ఫంక్షన్ హల్ నందు ప్రధానమంత్రి స్వయం ఉపాధి కల్పన (PMEGP) అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమానికి సంబంధిత అధికారులు బ్యాంకు అధికారులు ప్రజా ప్రతినిధులు అందరూ హాజరై యువ పారిశ్రామిక వేత్తలుగా ఎదగడానికి ఏవిధంగా లోన్లు కోసం దరఖాస్తు చేసుకోవాలి, సబ్సిడీ ఎలా పొందాలి ఎలాంటి అవకాశాలు ఉన్నాయి, ఏవిధమైన పరిశ్రమలు స్థాపించుకోవచ్చు వంటి సమగ్ర వివరాలు తెలియజేస్తారు అని తెలిపారు. అలాగే శేషు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి 18 ఏళ్ళు నిండి కనీసం 8వ తరగతి చదివిన ప్రతి ఒక్కరు అర్హులు అని, కాబట్టి ఇలాంటి సువర్ణ అవకాశం నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఒక్క యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని అని కోరారు. మండల అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం మొట్టమొదటిసారిగా జరుగుతుంది అని గౌరవ ఎమ్మెల్యే ఈ ప్రాంతంలో యువతి యువకులను యువ పారిశ్రామిక వేత్తలుగా చేయడానికి కృషి చేస్తున్నారు అని కాబట్టి దీన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి కుక్కల మాధవరావు, మాజీ జెడ్పిటిసీ శీలం రామచంద్రరావు, బూసా సత్యనారాయణ, ముళ్ళపూడి శ్రీను, లింగాల సత్యనారాయణ, ఆలపాటి రాము, బలుసు కిరణ్, తడిగడప నరేష్, గోలి అనిల్, రాగాని శ్రీను, కొట్టారు ప్రసాద్, బాబీ, యారమల్ల సబ్బారావు, వేములపల్లి శ్రీను, పల్లారావు, సుబ్రహ్మణ్యం, తాళ్లూరి వెంకటేశ్వరవు, గంట శ్రీను, లాగు సురేష్, మాణిక్యం, బజారు, గంగ, చిటికిన శ్రీను, అంజి, ప్రభాకర్, బండారు వెంకట్రావు, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్పై కేసీఆర్ వంద అబద్దాలు – ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- కాంగ్రెస్ మాట తప్పదు – లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును పూర్తి చేస్తాం
- ప్రతిపక్ష హోదాలో పోరాడాం, అధికారంలో ప్రాజెక్టు పూర్తి చేస్తాం. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ మంజూరుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి
- లాల్పహాడ్ నుండి ఎలికట్ట వరకు నాలుగు లైన్ రోడ్డుకు కు కృషి చేస్తా. ఎమ్మెల్యే



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణంపై గత పదేళ్లలో కేసీఆర్ వంద సార్లు హామీలు ఇచ్చి ఒక్కటిన్నీ నెరవేర్చలేదని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆక్షేపించారు. ఆదివారం జిల్లేడు చౌదరిగూడెం మండలంలోని లాల్పహాడ్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రం పల్లి రాజు ఆధ్వర్యంలో జరిగిన అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ...లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం కోసం గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష హోదాలో ఎన్నో పోరాటాలు, నిరసన దీక్షలు చేపట్టింది. కానీ గత దశాబ్దంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ మాటలు చెప్పి ప్రజలను మోసగించారు. కనీసం ప్రాజెక్టు స్థలంలో మట్టి కూడా తీయలేదు. కాంగ్రెస్ హయాంలో ఈ ప్రాజెక్టును పూర్తి చేసి తీరతామని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ మాట తప్పదని, ఇక్కడి ప్రజల నీటి అవసరాల కోసం రిజర్వాయర్ను నిర్దేశిత సమయంలో పూర్తి చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని తెలిపారు. గతంలో ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు తెలంగాణ సీఎల్పీ నేత, ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సైతం లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మాణ స్థలంలో పాదయాత్ర చేసి దీక్ష చేపట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.శివారు ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.ఉమ్మడి కొందుర్గు మండల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. లాల్పహాడ్ నుండి ఎలికట్ట వరకు నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తాను. ఇక్కడ అభివృద్ధి కేవలం మాటల్లో కాదు, పనుల్లో కనిపించాలని తెలిపారు. ప్రజా సంక్షేమం, పార్టీ కార్యకర్తల భరోసా ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు నాకు ఎదురైన ఇబ్బందులు తలచుకుంటే, నేడు మీ ఆదరణతో ఎమ్మెల్యేగా నిలిచినందుకు గర్వంగా ఉంది. నేను ఎవరికి భయపడను, నన్ను వెన్నంటే నడిపించిన కార్యకర్తలకు, రాష్ట్ర ముఖ్యమంత్రికి మాత్రమే భయపడతానని స్పష్టం చేశారు. చౌదరిగూడెం అభివృద్ధికి ప్రాధాన్యం చౌదరిగూడెం అభివృద్ధి పేరుతో గత పాలకులు కేవలం హామీలే ఇచ్చారని, కానీ ఏ చిన్న అభివృద్ధి జరగలేదని ఎమ్మెల్యే శంకర్ విమర్శించారు. ఆయన మాట్లాడుతూ, "ఈ మండలానికి ఒక సొంత కార్యాలయం ఉండేలా చర్యలు తీసుకుంటాం. ఎంపీడీవో భవనం భూమిపూజ చేసి, అక్కడ మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు భారీగా హాజరయ్యారు.

## తెలంగాణ ఉద్యమకారుల చైతన్య బస్సు యాత్ర

- ఉద్యమ కారులు, కళాకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి...



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** ఉద్యమకారుల చేతన్య యాత్రలో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం గజ్వేల్ నుంచి సిద్దిపేట మీదుగా సిరిసిల్ల, కరీంనగర్ కు బస్సు యాత్రగా బయలు దేరారు. అందులో భాగంగా ఆదివారం ఉదయం సిద్దిపేటలోని రంగదాంపల్లి చౌరస్తా అమరవీరుల స్థూపం వద్ద ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు పెంటం స్వామి మరియు జిల్లా అధ్యక్షులు భాసంగారి వంశీధర్ ఆధ్వర్యంలో వారికి స్వాగత ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు తదితరులతో కలిసి మాట్లాడుతూ....గత ప్రభుత్వం మనకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేశారని, మరి ఈ ప్రభుత్వమైనా ఉద్యమకారులు అందరికీ తగిన గుర్తింపు కార్డులు, 250 గజాల ఇల్లు, హెల్త్ కార్డుల తో పాటు వారి పిల్లలకు కేజీ టు పీజీ ఉచిత విద్యను అందించాలని ఉద్యమకారుల తరపున కోరుతున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బాసంగారి వంశీధర్, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు పెంటం స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు నాయిని కృష్ణతో పాటు కార్యదర్శి ప్రశాంత్, కొమురవెల్లి మండల అధ్యక్షులు అంబటిపల్లి ఈశ్వర్, జహీర్, చిలుక మహేష్, దుబ్బాక శ్యామ్ సుందర్, అందే అశోక్, అంబటి అంజయ్య, గుర్రం శ్రీనివాస్ విశ్వనాథ్, దుబ్బాక, గజ్వేల్, చేర్యాల, హుస్నాబాద్ నియోజవర్గ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధిని గాలికొదిలేసిన హరీష్ రావు

- రాజకీయాలు చేస్తూ కాలమెల్లదీస్తున్న వైనం
- కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాల అభివృద్ధి
- మీసం నాగరాజ్ యాదవ్ డీసీసీ ప్రధాన కార్యదర్శి



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధిని ఎంఎల్ఏ హరీష్ రావు గాలికొదిలేసి, కాంగ్రెస్ ప్రభుత్వం పై అసత్యప్రచారాలు చేస్తూ కాలమెల్లదీస్తున్నాడని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ ఆరోపించారు. ఆదివారంనాడు ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో హరీష్ రావు కు సిద్దిపేట నియోజక వర్గంలో కేవలం కమిషనులు వచ్చే పనులు మాత్రమే చేసి అభివృద్ధి పట్టించుకోలేదని, ఇప్పుడు పూర్తి స్థాయిలో సిద్దిపేట నియోజకవర్గాన్ని గాలికొదిలేసి రాజకీయాలు చేస్తూన్నాడని మండిపడ్డారు. కేవలం కాంగ్రెస్ పార్టీని,సీఎం రేవంత్ రెడ్డి ని విమర్శించడమే హరీష్ రావు పనిగా పెట్టుకున్నారని, కాంగ్రెస్ పార్టీపై కానీ సీఎం రేవంత్ రెడ్డి పై అవాక్కులు చెవాక్కులు పేలిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి చెందుతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీతో సబండ వర్గాలు అభివృద్ధి చెందుతాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ ,ఎస్సి రిజర్వేషన్ బిల్లు తేవడం చారిత్రాత్మకం నిర్ణయం అన్నరు. సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులూ కోరిమి రాజు, మందపల్లి సంపత్, కల్లూరి నర్సయ్య, నరేష్, మధు తదితరులు పాల్గొన్నారు .

## జనహృదయనేతకు పుట్టినరోజు శుభాకాంక్షలు




**చట్టం కోరుట్ల ప్రతినిధి:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా కోరుట్ల నియోజకవర్గం కోరుట్ల, మెట్ పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాలకు చెందిన బీజేపీ బీజేవైఎం వివిధ హోదాల పాదాధికారులు వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు అభిమానులు సురభి నవీన్ కుమార్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ యువజన నాయకులు అభిమానులు భారీ ఎత్తున వివిధ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన వేదపండితులు సురభి నవీన్ కుమార్ ఆశీర్వచనాలు అందజేశారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సురభి పౌండేషన్ ద్వారా కోరుట్ల పట్టణంలోని 29 వ వార్డు ప్రజలకు టీచర్స్ క్లబ్ రోడ్ లో సొంత నిధులతో ఫిల్టర్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. అమ్మాపౌండషన్ ద్వారా పేదలకు మూగజివాలకు ఆహారాన్ని సమాకూర్చారు రక్తదాన శిబిరాలు నిర్వహించారు. కోరుట్ల పట్టణంలోని బీజేపీ పార్టీ సురభి నవీన్ కార్యాలయంలో పుట్టినరోజు సంబరాలు బీజేపీ మహిళా నాయకులు కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి బీజేపీ బీజేవైఎం ముఖ్య నాయకులు వివిధ హోదాల పాదాధికారులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అహలె హదీస్ ఈద్గాలో ఇఫ్తార్ విందు



**చట్టం రామగుండం :** రామగుండం నియోజకవర్గం గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి పక్కన ఉన్న అహలె హదీస్ ఈద్గాలో రంజాన్ పండుగ పురస్కరించుకొని ప్రభుత్వం తరపున ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో రామగుండం నియోజకవర్గం శాసనసభ్యుల రాజ్ ఠాగూర్ పాల్గొన్నారు. ముస్లిం పెద్దలతో కలిసి ప్రార్థనలు చేశారు. మత పెద్దలకు పండ్లను తినిపించి ప్రతిరోజు ఉపవాసం చేస్తూ అల్లాను కొలుస్తున్న మైనారిటీ సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కుమారస్వామి, రామగుండం నియోజవర్గం మస్జిద్ కమిటీ పెద్దలు, మైనారిటీ కుటుంబ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తాజా మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# బాసర త్రిబుల్ ఐటీలు ఘనంగా ముగిసిన టెక్ ఫెస్టివల్

- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- కళాశాలలో ఘనంగా స్పోర్ట్స్ డే




**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** రాజీవ్ గాంధీ శాసన సాంకేతిక పరిజ్ఞాన విశ్వవిద్యాలయం బాసర త్రిబుల్ ఐటీ లో మూడు రోజుల నుండి సాంకేతిక పండుగా అంగరంగా వైభంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్, ఓఎస్డి ప్రొఫెసర్ మురళీ దర్శన్, ఏవో రణధీర్ సాగిలతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం టెక్ ఫేస్ట్ నిర్వహించుకుంటామని తెలిపారు. మార్పు, ఓర్పు, ఓదార్పు, కలుపు, లేదు ముగింపు అనే నినాదంతో ముందుకెళ్తామని తెలిపారు. ఆర్జీయూకేటిని ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. సాంకేతిక విద్యతో పాటు క్రీడా, సంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అన్ని వసతులు కల్పిస్తామని వెల్లడించారు. ఇంజనీరింగ్ విద్యార్థుల వినూత్న ఆలోచనలు, వారి సామర్థ్యాలను, ప్రతిభను ప్రదర్శించడానికి అవకాశం కల్పించడానికి అనేక టాప్ క్లాస్ ఈవెంట్ లు నిర్వహించామని వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ తెలిపారు. మేధస్సుకు పదును పెట్టి ఆహా అనిపించే ఆవిష్కరణలు చేస్తున్నారు. విద్యార్థి దశ నుంచే సృజనాత్మకతతో ప్రాజెక్టు నమూనాలు, పోస్టర్ ప్రజెంటేషన్లు అబ్బురపరిచాయని తెలిపారు. ఆధునిక సాంకేతికత అందిపుచ్చుకుంటూ వినూత్న ఆవిష్కరణలకు తెర తీశారు. ప్రజలకు ఉపయోగపడే పరికరాల నమూనాలతో ప్రతిభ చాటుతున్నారు. అంత:ప్రజ్ఞ టెక్ఫెస్ట్ లో ఆలోచింపజేసే ప్రదర్శనలతో ఆకట్టుకున్నాయని తెలిపారు. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను ఎంతో గొప్పవన్నారు. సిఎస్సి విభాగం విద్యార్థి బృందం చేసిన డ్రైవింగ్ సిమ్యూలేటర్ ప్రాజెక్ట్ ప్రత్యేకంగా నిలిచింది. వినియోగదారులకు అసలు కార్ రేసింగ్ అనుభూతిని అందించడానికి రూపొందించబడింది. ఇది స్టీరింగ్, యాక్సిలరేటర్, బ్రేక్ వ్యవస్థలను అందిస్తుంది, తద్వారా వినియోగదారులు అధిక వేగంతో కారును నడిపించే అనుభూతిని పొందగలరు. ఈ సిమ్యూలేటర్ రేసింగ్ మరియు కొత్తగా డ్రైవింగ్ నేర్చుకునేవారికి అత్యుత్తమ అనుభవాన్ని అందించేందుకు దృష్టి సారిస్తుంది. ఈ ప్రాజెక్ట్ ను CH. రాము, K. అనికేత్, M. విజయ సింహా రెడ్డి అభివృద్ధి చేశారు, దీని లక్ష్యం వాస్తవిక డ్రైవింగ్ అనుభూతిని కలిగించడం. ఆర్జీయూకేటీ యూనివర్సిటీ 3D ఇంటరాక్టివ్ గేమ్ఈ ప్రాజెక్ట్ ఒక 3D ఇంటరాక్టివ్ గేమ్, ఇది ఆర్జీయూకేటీ యూనివర్సిటీని వర్చువల్ వాతావరణంలో జీవంతంగా ప్రదర్శిస్తుంది. ఇది ప్లేయర్లకు కళాశాల క్యాంపస్‌ను గేమ్‌గా అన్వేషించే అవకాశం ఇస్తుంది, అందువల్ల ఒక వినోదాత్మక మరియు మిమ్మల్ని పూర్తిగా లోతుగా అనుభవించగల అనుభూతిని అందిస్తుంది. మేము Unity సాఫ్ట్‌వేర్ ఉపయోగించి ప్రధాన గేమ్‌ను అభివృద్ధి చేశాము, బ్లెండర్ ద్వారా గేమ్‌లో ఉపయోగించిన అన్ని 3D మోడల్స్‌ను డిజైన్ చేసాము. ఈ గేమ్ పూర్తిగా వినోదం కోసం రూపొందించబడింది, విద్యార్థులకు వారి క్యాంపస్‌ను వర్చువల్ ప్రపంచంలో అన్వేషించే ఒక ప్రత్యేకమైన అవకాశం అందించడమే దీని లక్ష్యం.

**అభివృద్ధి బృందం:**
మేము ఆర్జీయూకేటీ యూనివర్సిటీలో మూడో సంవత్సరం ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు టి. శ్రీనివాస్ బ్లెండర్ ద్వారా 3D మోడల్స్‌ను డిజైన్ చేశారు. జి. అనిల్ Unity లో C# ఉపయోగించి కోడింగ్ మరియు గేమ్ ఇంప్లిమెంటేషన్ నిర్వహించారు. ఈ గేమ్ మా కళాశాల వాతావరణాన్ని ఇంటరాక్టివ్ గా చూపించేందుకు రూపొందించిన ఒక వినోదాత్మక ప్రాజెక్ట్, సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు అబ్బురపరిచాయి. ఖలీల్ హెచ్వోడి ఆధ్వర్యంలో కాంక్రీట్ కానో, ఫ్లోటింగ్ బ్రిడ్జి, టర్న్ ట్రెక్, క్లోవర్ ఇంటర్‌సెక్షన్, బాంబూనార్చ్ బ్రిడ్జి, స్వింగింగ్ రోప్ బ్రిడ్జి వంటి విద్యార్థుల సాంకేతిక ఆవిష్కరణలు ఈ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణలుగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఓఎస్డి ప్రొఫెసర్ మురళీ దర్శన్ ఏవో రణధీర్ అసోసియేటెడ్ డీన్స్ డాక్టర్ మహేష్ డాక్టర్ విట్టల్, కన్వీనర్లు డాక్టర్ అజయ్, డాక్టర్ రాములు, ప్రభాకర్, ప్రకాష్, వివిధ విభాగాధిపతులు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రమాదవశత్తు చెరువులో పడి వ్యక్తి మృతి



**చట్టం న్యూస్ నస్రుల్లాబాద్ :** కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండలం నాచుపల్లి గ్రామంలో ఆదివారం రోజు ఉదయం కీసరి రాములు తండ్రి భద్రయ్య వయసు 37 నాచుపల్లి గ్రామ చెరువులో ప్రమాదవశత్తు కాలుజారి పడి మృత్యువాత చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కీసరి రాములు మృత్యుతో నాచుపల్లి గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. మృతుడి భార్య వీణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని నస్రల్లాబాద్ ఎస్సై లావణ్య తెలిపారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భాగవత సప్తాహం



**చట్టం కోరుట్ల ప్రతినిధి :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అభినవ శుక శ్రీ బుర్ర భాస్కర శర్మ గారిచే భాగవత సప్తాహం ప్రవచన కార్యక్రమం నాలుగవ రోజు ఆసక్తికరంగా జరిగింది. ఈరోజు నృసింహ అవతారం గురించి, భక్త ప్రహ్లాదుని భక్తి ప్రపత్తుల గురించి అధ్యంతం రసవత్తరంగ వివరించడం జరిగింది, భగవంతుణ్ణి చేరుకోవడానికి భక్తి ఒక్కటే మార్గమని వివరించారు. ఈ కార్యక్రమంలో కొత్త సురేష్, కొత్త సుధీర్, అల్లాడి ప్రవీణ్, అల్లాడి మహేష్, కూరగాయల శ్రీహరి తదితరులు ఉన్నారు.

# ముదిరాజుల హక్కుల కోసం సమరభేరి



**చట్టం షాద్ నగర్ ప్రతినిధి:** హైదరాబాద్ గచ్చిబౌలి జంక్షన్ లోని ఎస్ వికే హాల్ లో షాద్ నగర్ తాలూకా ముదిరాజ్ సంఘం నియోజకవర్గ యువత అధ్యక్షుడు శ్రీధర్ వర్మ ముదిరాజ్ నేతృత్వంలో సభ విజయవంతంగా జరిగింది. ఈ సభలో ముదిరాజ్ కులస్తుల కోసం డి గ్రూప్ నుండి ఇతర గ్రూపులకు మార్పు కోసం పోరాటం చేయాలని, ముదిరాజ్ సమాజం అందరూ ఐక్యంగా ముందుకు రావాలని శ్రీధర్ వర్మ ముదిరాజ్ ప్రతిపాదించారు. ఈ సభలో ముదిరాజ్ సమాజం హక్కుల కోసం సమరభేరి మోగించడం జరిగింది. ఈ కార్యక్రమానికి షాద్ నగర్ తాలూకా ముదిరాజ్ సంఘం సంఘీభావం తెలియజేసింది. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న ముదిరాజుల ఐక్యత మరియు హక్కుల సాధన ప్రధాన ఎజెండాగా నిలిచింది. విద్య, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో ముదిరాజుల అభివృద్ధి కోసం భవిష్యత్ కార్యాచరణపై చర్చలు జరిగాయి. ఈ సభలో రాష్ట్ర ముఖ్య నాయకులు ఉప్పరి నారాయణ ముదిరాజ్, గోల్డ్ మ్యాన్ అశోక్ ముదిరాజ్, చంద్రశేఖర్ ముదిరాజ్, కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ వై శివ ముదిరాజ్, రాష్ట్ర మహిళా అధ్యక్షులు వరలక్ష్మి ముదిరాజ్, అనిత ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. షాద్ నగర్ ముదిరాజ్ సంఘం గౌరవ సభ్యులు పద్మ కృష్ణయ్య, మహేష్ ముదిరాజ్, కొండాపూర్ అన్వేష్ ముదిరాజ్, పటాన్చెరువు నారబోయిన శ్రీనివాస్ ముదిరాజ్, కావలి శీను, దిల్సుఖ్నగర్ రమణాకర్ ముదిరాజ్, శేర్లింగంపల్లి మరియు పలు నియోజకవర్గ ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సభలో పాల్గొన్న అన్ని నియోజకవర్గాల ముదిరాజ్ ముఖ్య నాయకులు, సభ్యులు, కార్యనిర్వాహకులకు శ్రీధర్ వర్మ ముదిరాజ్ ధన్యవాదాలు తెలిపారు. ముదిరాజ్ సమాజం ఐక్యంగా నిలచి తమ హక్కుల కోసం పోరాటం చేయాలని సభలో ఉద్ఘాటించారు.

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం




**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ రాంమందిర్ ఉన్నత పాఠశాలకు చెందిన 200607 బ్యాచ్ విద్యార్థులు, ఇటీవల మరణించిన తమ స్నేహితుని కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ మిత్రుడి కుమార్తె పేరిట కిసాన్ వికాస్ పత్రం పథకం కింద తమ బ్యాచ్ విద్యార్థులు అందరూ కలిసి ఆర్థిక సాయం చేసి వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు.

# "సీసీ రోడ్డు" పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతరావు



**చట్టం బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో గుర్రం గల్లీకి సీసీ రోడ్ నిర్మాణం కొరకు రూ .10 లక్షల NREGS నిధులతో సీసీ రోడ్డు పనులను ఆదివారం నాడు జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు పూజ చేసి కొబ్బరికాయలు కొట్టి సీసీ రోడ్డు ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షుడు యోగేష్ ,బిచ్కుంద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగాధర్. డెలికేట్ విఠల్ రెడ్డి, బిచ్కుంద పట్టణ అధ్యక్షుడు సాయిల్ రమేష్ సెట్ కార్, , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగనాథ్ పటేల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయిని అశోక్, మాజీ జెడ్పిటిసి నాగనాథ్, నౌషా నాయక్, బాలకృష్ణ పందు పటేల్ , సిద్ధప్ప పటేల్ , ప్రేమ్ షీట్ , జలీల్ , దశరథ్ స్వామి , మీసేవ బాబు , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఎల్లారెడ్డి ఏఓగా విధుల్లో చేరకుండానే గుండెపోటుతో మృతి



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** ఎల్లారెడ్డికి చెందిన విజయకుమార్ సోమవారం ఎల్లారెడ్డి ఆర్డీవో ఆఫీస్ లో ఏవోగా విధుల్లో చేరాల్సి ఉండగా శనివారం రాత్రి హైదరాబాద్ లో గుండెపోటుతో మరణించారు. బదిలీ కన్నా ముందు కామారెడ్డి జిల్లా బాన్సువాడలో ఆర్డీఓ ఆఫీస్ లో ఏవో గా విధులు నిర్వహించారు.

# భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా షాద్ నగర్లో మెగా రక్తదాన శిబిరం




- నేటి యువత భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలి
- యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ వ్యవసాయ కార్మిక సంఘం. గిరిజన సంఘం జన విజ్ఞాన వేదిక

**చట్టం షాద్ నగర్ ప్రతినిధి:** స్వాతంత్ర్య సమరయోధుడు షహీద్ భగత్ సింగ్ 98వ వర్ధంతి సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మెగా రక్తదాన శిబిరం కూడా విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఫరూక్ నగర్ మండల విద్యాధికారి మనోహర్ ప్రసంగించారు. మనోహర్ తన ప్రసంగంలో...దేశం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి భగత్ సింగ్. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలి. నేటి సమాజ పరిణామ క్రమంలో యువత చెడుదారి పట్టకుండా మంచి మార్గంలో పయనించాలని ఆవహించారు. షాద్ నగర్ ఎస్ఐ రామచంద్రయ్య మరియు డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు కూడా తమ మాటల్లో...ఆనాడు దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు ప్రాణాలను అర్పించారు. అందులో ముఖ్యులు చిన్న వయసులోనే దేశం కోసం ప్రాణాలర్పించిన వ్యక్తి భగత్ సింగ్. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలి. విద్యతోనే పేదరికాన్ని నిర్మూలించవచ్చని సూచించారు. భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన సంఘటన అని పేర్కొన్నారు. రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫరూక్ మండల యుటిఎఫ్ అధ్యక్షులు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి బిజిలి సత్యం, యూటిఎఫ్ నాయకులు రవి, శ్రీనివాస్, రాములు, ప్రజాసంఘాల నాయకులు కురుమయ్య, వ్యాకాస్, శీను నాయక్, మందారం నర్సింలు, ఈశ్వర్, శ్రీకాంత్, శివ, పద్మా రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

- మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**చట్టం; శంకరపట్నం :** పవిత్ర రంజాన్ మాసాంతం వరకు ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయతకు, మత సామరస్యానికి ప్రతీక అని మానకొండూరు శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శంకరపట్నం మండల కేంద్రంలోని మాధవ సాయి గార్డెన్ లో ముస్లిం సోదరుల కోసం ఆయన ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విరమింపజేశారు. అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అన్ని మతాల సారం ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆకాంక్షించారు. రంజాన్ మాసం ప్రారంభమైన నాటి నుండి ముగిసేవరకూ ముస్లింలు పగలు నిష్టగా 'రోజా' ఉపవాస దీక్షలను పాటిస్తారన్నారు. కేవలం ఆహార పానీయాలను మానివేయడం మాత్రమే 'రోజా ' కాదని, ఇది నిష్టనియమాలతో కూడుకున్న జీవన విధానమని ఆయన పేర్కొన్నారు. ఈ ఉపవాస దీక్ష లక్ష్యం మనిషిలో దైవభీతి, దేవుడిపట్ల నమ్మకం మొదలైన మహత్తరమైన సుగుణాలను పెంపొందింపజేయడమేన్నారు. ఈ ఇఫ్తార్ విందులో శంకరపట్నం మండలం తహసిల్దార్ భాస్కర్, పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, గోపగోని బసవయ్య గౌడ్, నాంపల్లి తిరుపతి, మొలంగూరు సదానందం, కవ్వ పద్మ, వెంకటేశ్వర్లు, బండారి తిరుపతి ఎండి జహంగీర్ ఇస్మాముద్దీన్ షారుక్, అమీర్, ముస్లిం మత పెద్దలు కాజా మోహినిద్దీన్ వాజిద్ మోయిన్ రియాజ్ తోపాటు వివిధ గ్రామాల నుంచి ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఇఫ్తార్ విందు



**చట్టం న్యూస్ జహీరాబాద్ :** రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకుని ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంధర్భంగా శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ మాట్లాడుతూ,కుల మతాలకతీతంగా ఇఫ్తార్ విందులో పాల్గొనడం సోదరాభావాన్ని పెంచి లౌకిక విలువలను కాపాడుతాయని, ముస్లిం సోదరులు నెలరోజుల పాటు అత్యంత కఠిన నియమాలతో అల్లాను ప్రార్థిస్తారని, అల్లాదయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలన్నారు వారు అన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు పండ్లు తినిపించి ఉపవాసన్ని విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్లు గుండప్ప, రామకృష్ణ రెడ్డి, మాజీ ఆత్మ చైర్మన్ లు విజయ్ కుమార్, పెంట రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ లు అల్లాడి నర్సింలు, తాంజిమ్,మాజి పట్టణ అధ్యక్షులు మోహి ఉద్దీన్, మాజీ రైల్వే మెంబర్ షేక్ ఫరీద్, మొగుడంపల్లి మండల అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, ఝరాసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, పాక్స్ చైర్మన్ మచెందర్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, న్యాల్కల్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు నర్సింహ రెడ్డి, ముర్తుజా, జుబేర్,అదేవిధంగా బిఆర్ఎస్వి నియోజకవర్గ ఇంచార్జ్ రాకేష్, విధ్యార్థి నాయకులు ఓంకార్, ఫయాజ్, అశోక్ రెడ్డి, మరియు బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు




**చట్టం బిచ్కుంద:** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా. ఆదివారం నాడు బిచ్కుంద మండల కేంద్రంలో ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్లికార్జున అప్ప సెట్ కారు ,డెలికేట్ విట్టల్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.. పవిత్రమైన రంజాన్ మాసంలో చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమన్నారు. రంజాన్ మాసం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు.. ఇఫ్తార్ విందులతో సోదరభావం పెంపొంది, ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు బిచ్కుంద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగాధర్, శోపన్ సార్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగనాథ్ పటేల్, దశరథ్ స్వామి, మైనార్టీ నాయకులు పాషా సెట్, గౌసెట్, కలీం, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు పనులకు భూమి పూజ చేసిన ఆడే గజేందర్



**చట్టం నేరడిగొండ :** మండలం లోని తేజాపూర్ గ్రామ పంచాయతీ పరిధి లో NREGS నిధుల నుంచి 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీల పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈ ప్రజా ప్రభుత్వంలో మంత్రి సీతక్క సహాయంతో నియోజకవర్గానికి 13 కోట్ల రూపాయలతో నిధులు తెచ్చామని నియోజకవర్గంలో ప్రతి గూడెంలో రోడ్లు వేసే బాధ్యత తీసుకుంటానని అన్నారు. మంత్రి సీతక్కకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయన వెంట బోథ్ నియోజకవర్గ యువజన అధ్యక్షులు బద్దం పోతా రెడ్డి, సినియార్ నాయకులు పాల శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మొగులన్, విలాస్, అశోక్, స్వామీ, సతీష్, కృష్ణ, నిషంత్, గంగాధర్, పృథివి రాజ్ గ్రామస్తులు గోవర్ధన్, నాగయ్య , లాస్మన్న, ముకేష్, చందు, రమణ, గంగయ్య, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్...

- ఎమ్మెల్యే పై ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు
- ఖబర్దార్ మాజీ సీఎం కేసీఆర్ చందర్



**చట్టం రామగుండం :** రామగుండం నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పై ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు గోదావరిఖని పట్టణ చౌరస్తాలో NSUIరామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడు దాసరి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మాజీ సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మహంకాళి స్వామి మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో ఈ ప్రాంతాన్ని దోచుకుతిన్నారే గాని అభివృద్ధి చేసింది ఏం లేదన్నారు. సుమారు 500 కోట్ల నిధులతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ పై మాజీ సీఎం కేసీఆర్ ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకోమన్నారు. గోదావరి గోస పేరుతో పాదయాత్ర చేస్తే ప్రజలు సహించరన్నారు. కాసుల కోసం కక్కుర్తి పడిన బీఆర్ఎస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టులను కోట్లాది రూపాయలు దండుకున్నారని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పినప్పటికీ నాయకులకు సిగ్గు లేదన్నారు. 119 నియోజకవర్గాలలో రామగుండం నియోజకవర్గాన్ని నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతున్న మక్కాన్ సింగ్ పై అవాక్కులు చివాక్కులు చేస్తే ఖబర్దార్ అన్నారు. . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అతి ఉష్ణోగ్రత వలన టెలిఫోన్ ప్రజావాణి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** అధిక ఉష్ణోగ్రతల కారణంగా జిల్లాలోని మారుమూల ప్రాంతాల ప్రజల సహాయార్థం ప్రతి సోమవారం టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి కాలం అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో 24.03.2025 నుండి ప్రతీ సోమవారం ప్రజలు ప్రజావాణి కార్యక్రమానికి తమ అర్జీలను సమర్పించేందుకు వీలుగా ఉదయం 10:30 నుంచి 11 గంటల వరకు 91005 77132 ఫోన్ నంబర్ కు కాల్ చేసి నేరుగా తమ సమస్యలను తెలిపి, దరఖాస్తులను వాట్సప్ ద్వారా పంపవచ్చని తెలిపారు. టెలిఫోన్ ప్రజావాణి ద్వారా స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి, ఆన్ లైన్ లో నమోదు చేసి పరిష్కరిస్తామని, అలాగే 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు యధావిధిగా సాధారణ ప్రజావాణి ఉంటుందని, దూర ప్రాంత ప్రజలు టెలిఫోన్ ప్రజావాణి ని వినియోగించుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే..



**చట్టం బిచ్కుంద:** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల సొసైటీ చైర్మన్ నల్చర్ బాలాజీ (బాలు) కుమారుల నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం లో జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు పాల్గొన్నారు అనంతరం ఎమ్మెల్యే గారిని సొసైటీ చైర్మన్ బాలు శాలువతో సన్మానం చేశారు, ఎమ్మెల్యే తో పాటు బిచ్కుంద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగాధర్ డెలికేట్ విఠల్ రెడ్డి , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగనాథ్ పటేల్, మద్నూర్ సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్, పుల్కల్ మాజీ సొసైటీ చైర్మన్ వెంకటరెడ్డి, కామారెడ్డి జిల్లా యూత్ ఉపాధ్యక్షులు యోగేష్, నౌషా నాయక్, సిద్ధప్ప పటేల్, బందు పటేల్, దశరత్ స్వామి, గోల్డ్ షాప్ అశోక్, కలీం తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ ఆశయాలని కొనసాగించాలి



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మామిడిపల్లిలో గల భగత్ సింగ్ విగ్రహం వద్ద ఆదివారం రోజు భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణా రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్, సిఐటియు ఆర్మూర్ మండల కన్వీనర్ కూతాడి ఎల్లయ్య లు మాట్లాడుతూ, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్దేవులు, బ్రిటిష్ సామ్రాజ్యవాద దోపిడీకి వ్యతిరేకంగా ఈ దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని ఉద్యమాన్ని కొనసాగించారన్నారు. నా దేహాన్ని ముక్కలుగా చేసిన ఈ దేశాన్ని ముక్కలుగా కానివ్వమని నినదించి గొంతెత్తి చాటాడు అని అన్నారు. భగత్ సింగ్ చిన్న వయసు నుండే ఉద్యమాలు చేస్తూ తన 23 ఏళ్లకే ఉరి కంబాన్ని ముద్దాడారన్నారు. పంజాబ్ ను బ్రిటిష్ వారు స్వాధీనం చేసుకున్నాక వచ్చిన కరువు కాటకాలు ఆంగ్లేయులు పెంచిన నీటి తీరువా అనేక రెట్లు పెంచి బారాలు మోపినప్పుడు జరిగిన రైతాంగ పోరాటాలకు భగత్ సింగ్, బాబాయి అజిత్ సింగ్ నాయకత్వం వహించారన్నారు. తీవ్ర జైలు శిక్ష అనంతరం ప్రవాస జీవితం గడిపారు గదర్ వారసత్వాన్ని కొనసాగించాడన్నారు. బాంబులు యాక్షన్ ప్లాన్ల ఆరాధనా నుండి హిందుస్థాన్ రిపబ్లిక్ ఆర్మీని హిందుస్థాన్ సోషలిస్టు రిపబ్లిక్ అసోసియేషన్ గా మార్పు చేశాడన్నారు. సోషలిస్టు విప్లవమే సమూల మార్పునకు అవసరమనే దశకు చేర్చిందన్నారు. భగత్ సింగ్ పై బ్రిటిష్ వారు మోపిన దేశద్రోహ కేసులు నేటికీ ఎలుకలకు నచ్చని వాళ్లపై మోపుతూనే ఉన్నారు. పొద్దున లేస్తేనే పక్క దేశం పై పక్కా మతస్తుని పై పక్క కమ్యూనిస్టులపై దేశం భాష వారిపై ద్వేషం నింపే పనిలో ప్రజలను నిమజ్జనం చేస్తున్నారని అన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో దేశంలో అధిక ధరలకు నిరసనగా పేద, రైతు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ప్రజలను చైతన్యం చేసి ప్రభుత్వంపై పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. దేశంలో పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు పెద్దపీట వేసి ప్రజలపై భారాలను మోపుతున్నారని అన్నారు. ఈ విధానాన్ని విడనాడి ప్రజలపై భారాలు వేయకుండా పెట్టుబడి దారులనుండి రావాల్సిన పన్ను బకాయిలను వసూలు చేయాలని, ఇల్లు లేని పేదవారికి ఇల్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బుర్ర నాగరాజు, దండుగుల సాయిలు, బాసెట్టి సాయిలు, గంగారం, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులతో సమావేశాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**చట్టం /పరకాల :** ఆదివారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల మజీద్ కమిటీ సభ్యులు మరియు ముస్లిం సోదరులతో రంజాన్ పండుగ సందర్భంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోయే ఇఫ్తార్ విందు పై సమీక్షించారు.రంజాన్ మాసంలో ముస్లింలు ఆచరించే కఠోర ఉపవాసం,దైవ ప్రార్థనలు ఆధ్యాత్మికతను, క్రమశిక్షణను పెంపొందిస్తాయన్నారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిస్తోందన్నారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు.ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని కోరారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి




**చట్టం /పరకాల :** జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండ లోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ జిల్లా ప్రిపరేషన్ మీటింగ్ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు."జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్" కార్యక్రమం పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు.నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పాదయాత్రలు చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ఈ కార్యక్రమంలో కలిసి కట్టుగా విచ్చేసి కార్యాచరణలో భాగస్వామ్యం కావాలని అన్నారు. అనంతరం "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" పీఠికను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రతిజ్ఞ చేశారు.

## యువత భగత్ సింగ్ బాటలో ప్రయాణించాలి



**చట్టం / పరకాల :** భారత దేశ స్వేచ్ఛా స్వాతంత్రాల కోసం రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని అతి పిన్న వయసులో గడగడలాడించిన విప్లవ వీర కిషోరం షాహిద్ భగత్ సింగ్ బాటలో యువత ప్రయాణించాలని మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నక్క చిరంజీవి అన్నారు,ఆదివారం భగత్ సింగ్, రాజ్ గురు,సుక దేవ్ ల 93వ,వర్ధంతి సందర్భంగా పరకాల అమరవీరుల మైదానంలో ప్రజా సంక్షేమ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మడికొండ రఘుపతి అధ్యక్షతన వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సంధర్భంగా భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం చిరంజీవి మాట్లాడుతూ యువత భగత్ సింగ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని దేశ సమగ్రత సమైక్యతా కోసం, లౌకికవాద పరిరక్షణ కోసం, నిలబడాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు అంకేశ్వరపు ఐలయ్య, దాసరి రమేష్, సునేందర్, పిసిడబ్ల్యూ న్యూస్ పాషా, కోడేపాక భాస్కర్,సిలివేరు మనోహర్,మాడ విజయ్,ప్రభాకర్, కోగిల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.


## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే...

**చట్టం జుక్కల్:** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం బంగారు పల్లి గ్రామంలో ఇద్దరమ్మా ఇళ్ల నిర్మాణానికి జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు ఆదివారం నాడు శంకుస్థాపన చేశారు. అనంతరం దోస్పల్లి సమీపం నుంచి జుక్కల్ వరకు నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను పరిశీలించినారు. రోడ్డు పనులు వేగవంతం చేయాలని పనుల్లో నాణ్యత విధానాలను పాటించాలని కాంట్రాక్టర్లకు సూచించారు ఆయనతో పాటు జుక్కల్ మండల్కాం గ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సతీష్ పటేల్, సొసైటీ చైర్మన్ శివానంద్, రమేష్దేశాయ్, జుక్కల్ మాజీ సర్పంచ్ రాములు సెట్, మాజీ సొసైటీ చైర్మన్ సాయ గౌడ్, మాజీ సొసైటీ చైర్మన్ పడంపల్లి రాజు పటేల్, శివాజీ పటేల్, దిలీప్ పటేల్, పడంపల్లి మాజీ సర్పంచ్ రమేష్, గంగు నాయక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ శ్రీ శ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు



**చట్టం జుక్కల్:** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండల కేంద్రంలోని సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో శ్రీశ్రీశ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీ కాంతారావు .. ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ సమాజ హితం కోసం ఆయన చూపిన మార్గం సదా అనుసరణీయమని, వారి జీవిత సందేశాలు సమాజానికి మార్గదర్శకంగా ఉంటాయని, ఆయన బోధనలు ఆదివాసీ, గిరిజన సమాజ అభ్యున్నతికి తోడ్పడటమేగాక, సమానత్వానికి ప్రాధాన్యతనిచ్చాయని పేర్కొన్నారు.. శాంతికి, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా సేవాలాల్ మహారాజ్ నిలిచారని.. సమాజంలో ఉన్న అసమానతలను మరియు సాంఘిక దురాచారాలను రూపుమాపేందుకు తన చివరి శ్వాస వరకు కృషి చేశారన్నారు.. సేవాలాల్ మహారాజ్ బోధనలను సమాజంలోకి తీసుకెళ్లడంతో పాటు మనవంతుగా వాటిని పాటించడానికి కృషి చేద్దాం అని అన్నారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు బంజారా సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు.. అదేవిధంగా బంజారా సోదరుల కోరిక మేరకు జుక్కల్ నియోజకవర్గంలో బంజారా భవన్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు.. ఈ ఉత్సవ కార్యక్రమంలో బంజారా నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న పోచారం, కాసుల బాల్ రాజ్




**చట్టం న్యూస్ మోస్రా /వర్ని:** ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బాన్సువాడ పట్టణ కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్స్ లో రాష్ట్ర ప్రభుత్వం తరపున ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు, బాన్సువాడ సబ్ కలెక్టర్ శ్రీమతి కిరణ్మయి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ, గ్రామీణ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరుపుతున్న పండుగ రంజాన్, ఈ మాసంలో ముస్లిం సోదరులు భక్తిప్రపత్తులు, ఏకాగ్రత, ఆత్మను క్రమ పద్ధతిలో ఉంచుకొని క్రమశిక్షణతో ఉపవాస దీక్షలు కొనసాగిస్తున్నారు. ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో అసమానతలు లేని సమాజం కోసం ఉద్యమించాలి. ఐ.ఎఫ్.టీ.యు ఉపాధ్యక్షులు సూర్య శివాజీ



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మామిడిపల్లిలో భగత్ సింగ్ విగ్రహం వద్ద ఆదివారం రోజు పీ.డి.ఎస్.యు, ఐ.ఎఫ్.టీ.యూ ఆర్మూర్ కమిటీ ఆధ్వర్యంలో షహీద్ దివస్ సందర్భంగా అమరవీరులు కామ్రేడ్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐ.ఎఫ్.టీ.యూ జిల్లా ఉపాధక్షులు సూర్య శివాజీ, మాట్లాడుతూ దేశ స్వాతంత్రోద్యమంలో బ్రిటిష్ వాడికి ఎదురు నిలిచి కొట్లాడి, తమ ప్రాణాలనే అర్పించిన గొప్ప వీర కిశోరాలు భగత్ సింగ్, రాజగురు, సుఖదేవులు ఇచ్చిన పోరాటస్ఫూర్తితో నేటి సమాజంలోని అసమానతలు, అనిచివేతకి వ్యతిరేకంగా పోరాడాలని, విద్యార్థులు తమ జీవితలలో వాళ్ళ స్ఫూర్తితో ఉన్నత స్థాయికి చేరాలని పిలుపునిచ్చారు. అనంతరం పీ.డి. ఎస్.యు ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి హుస్సేన్, మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, భారతదేశ విముక్తి కోసం, స్వేచ్ఛా స్వాతంత్ర్యం కోసం తమ విలువైన ప్రాణాలను భారత జాతికి అంకితం ఇచ్చారని, ఉరితాడును ముద్దాడి అమరులయ్యారని, ఇరవై మూడేళ్ళ వయసులో ఈ దేశాన్ని పరాయి పాలన నుండి విముక్తి చేయాలని, బ్రిటిష్ కర్కశ పాలనపై తమ తిరుగుబాటు జండను ఎత్తి, ఎన్ని చిత్ర హింసలు పెట్టినా వెనక్కి తగ్గకుండా తుడికంటా పోరాడిన వీర యోధులు అని అన్నారు. తమ నిరసన గళాన్ని ప్రభుత్వానికి చెప్పడం కోసం పార్లమెంటు భవనంలో బాంబులు విసిరి ఇంక్విలాబ్ జిందాబాద్ అని నినదిస్తూ, తమ భావాల్ని కరపత్రాల్లో ముద్రించి బ్రిటిష్ వాళ్లపైకి విసిరి, తాము దొరికిపోయినా తాము ఇచ్చిన చైతన్యంతో దేశంలోని అశేష ప్రజానీకం స్వాతంత్ర్య ఉద్యమం లోకి వస్తుందని, తమ ప్రాణాలని సైతం లెక్క చేయకుండా ముందుకెళ్లిన వారు అన్ని అన్నారు. భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ ల స్ఫూర్తితో విద్యార్థులు ఎన్ ఈ పీ 2020, యూజీసీ నూతన ముసాయిదాకు వ్యతిరేకంగా విద్యారంగా సమస్యలపై పోరాటాలు ఉదృతం చేయాలని పిలుపునిచ్చారు. సామ్రాజ్యవాదానికి, పెట్టుబడిదారీ విధానానికి, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా స్వేచ్ఛా, స్వాతంత్ర్యం కోసం దోపిడీ, పీడన లేని నూతన వ్యవస్థ కోసం తిరుగుబాటుకి సిద్దం కావాలని హుస్సేన్ కోరారు. ఈ కార్యక్రమంలో పీ.డి.ఎస్.యు నాయకులు రాహుల్, సాయి, పవన్, గణేష్, నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి



**చట్టం నవీపేట్ :** ఆటో డ్రైవర్లకు కేంద్ర ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు కటారి రాములు, సయ్యద్ ఫైసద్దీన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో చలో పార్లమెంట్ వాల్ పోస్టర్లను నవీపేట్ మండల కేంద్రంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ గృహలక్ష్మి పేరుతో మహిళలకు ఫ్రీబస్సు చేయడం వల్ల ఆటో కార్మికుల జీవన ఆధారం బాగా దెబ్బతిన్న అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు సంవత్సరానికి 12000 రూపాయలు నెలకు 4000 రూపాయలను పెన్షన్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఆటో డ్రైవర్లకు ఇందిరమ్మ ఇండ్లు సొంత జాగా కలిగిన వారికి ఐదు లక్షల రూపాయల రుణం ఇవ్వాలని అన్నారు. వెహికల్ చట్ట ప్రకారం 15 లక్షల దాటిన వాహనాలకు టాక్స్లు వేసి ఆటో కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రైవేటు ఫైనాన్స్ యాజమాన్యాలు తమపై ఒత్తిడి చేయడం మానుకోవాలని లేనియెడల వారిపై ఉద్యమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాయక వాడి శ్రీనివాస్, మండల అధ్యక్షులు మేకల ఆంజనేయులు, నవీపేట్ మండల ఆటో యూనియన్ నాయకులు కబీర్ ఖాన్, రాజారాం, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ రిహబిటేషన్ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు



**చట్టం, వనస్థలిపురం :** వనస్థలిపురం ఎఫ్ సీఐ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆయుష్మాన రిహబిటేషన్ కేంద్రాన్ని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎల్ బి నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అధునాతన పరికరాలతో ఈ సెంటర్ ను ప్రారంభించిన నిర్వాహకులు డా. జీవికేఆర్ గౌడ్, డా. ఎమ్ రాజేందర్ రెడ్డి, డా. బి విజయ్ కుమార్, డా. కే కిషోర్ రెడ్డి లకు శుభాకాంక్షలు తెలిపారు. పేదవారికి మానవతా దృక్పథంతో సేవలందించాలని వారు కోరారు. రిహాబిటేషన్ సెంటర్ ద్వారా ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యాన్ని అందించి ఆరోగ్యాన్ని రక్షించే విధంగా వారికి భరోసా కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, సామ రంగారెడ్డి, ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, బండి దీక్షిత్, పలు పార్టీలకు చెందిన నేతలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విప్లవ యోధుడు సర్దార్ భగత్ సింగ్



దేశ స్వాతంత్ర్యంకోసంపోరాడి చిరునవ్వుతో ఉరికొయ్యలను ముద్దాడిన విప్లవ యోధులు సర్దార్ భగత్ సింగ్, రాజగురు, సుఖ్ దేవ్ లను స్ఫూర్తిగా తీసుకొని దోపిడీ లేని, సమ సమాజ నిర్మాణం కోసం పోరాడాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. 1931మార్చి 31న లాహోర్ సెంట్రల్ జైల్లో ఉరితీస్తున్నప్పుడు విప్లవం వర్ధిల్లాలి అంటూ నినదించి అమరులైన ఆ వీరకిశోరాలు దేశప్రజలగుండెల్లోచిరస్థాయిగా ఉంటారన్నారు. వరంగల్ కొత్తవాడలో 94వ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకట్రాములు మాట్లాడుతూ అమరుల త్యాగాలతో బ్రిటిష్ వలస పాలన పోయిన నేటికీ దేశంలో 90 శాతం మంది ప్రజలు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ బడుగు బలహీనవర్గాల వారు అణిచివేతకు దోపిడికి గురవుతూ దుర్భర జీవితాలు గడుపుతున్నారన్నారు. మరోవైపు కుబేరుల ఆస్తులు గుట్టల్లాగా పెరిగి ఆర్థిక అసమానతలు అంతులేకుండా పెరిగాయన్నారు. అమరవీరులు కలలుగన్న స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ఇంకా రాలేదన్నారు. అమరవీరుల ఆశయాలైన ఒక మనిషి మరో మనిషిని దోపిడీ చేయుటకు వీలులేని ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించే సోషలిస్టు సమాజ నిర్మాణంకై మరో స్వాతంత్ర్య పోరాటానికి నేటి యువతరం విప్లవ దీక్షతో ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆడెపు దేవేందర్, రమేష్, మనుబోతుల కుమార్, బొద్దుల బిక్షపతి, షేక్ హఫీజ్, వొల్లాల కిషోర్, మాదాసి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వీహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా నిరుపేద ముస్లీం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ



**చట్టం రామగుండం:** పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా వ్యాల్ల హరీష్‌రెడ్డి ఫౌండేషన్ ద్వారా తస్నిమ్ భాను, జాహిద్ పాషా ఆధ్వర్యంలో గోదావరిఖని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం 500 మంది నిరుపేద ముస్లీం కుటుంబాలకు రంజాన్ తోఫా (నిత్యావసర సరుకుల) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాళ్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ అధ్యక్షులు వ్యాళ్ళ అనసూర్యరాంరెడ్డి దంపతులు మరియు బీఆర్ఎస్ రాష్ట్ర మైనార్టీ నాయకులు జమీలుద్దీన్ హాజరై నిరుపేద ముస్లీం కుటుంబాలకు రంజాన్ తోఫా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫౌండేష్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్‌రెడ్డి మానవతా హృదయంతో నిరుపేద ముస్లీం కుటుంబాల్లో రంజాన్ పండుగ సంతోషంగా జరుపుకోవాలని నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. హిందు, ముస్లీంలు సోదర భావంతో పండుగలు జరుపుకోవడం తెలంగాణ సంస్కృతిగా కొనసాగుతుందన్నారు. భవిష్యత్‌లో నియోజకవర్గ వ్యాప్తంగా వీహెచ్ఆర్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ చేస్తామన్నారు. వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరెన్నో కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఆర్ ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ సిగిరి రాము అలాగే మైనార్టీ నాయకులు మున్వర్, మీర్ ఫయాజ్అలీ, హస్సేన్, టిప్పు సుల్తాన్, మొయిన్, పొలాడి శ్రీనివాసరావు, వంశీకృష్ణ, కొండ సురేష్, నర్సింగారావు, కడార్ల శ్రీధర్, అన్ను, బుర్హాన్, అధిక సంఖ్యలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులు,కళకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** వేములవాడ పట్టణం తిప్పాపూర్ బస్టాండ్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైతన్యబస్సు యాత్ర ఉద్యమ నాయకులు, ఉద్యమ నాయకురాల్లకు కళాకారులరాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి స్వాగతం పలుకుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా లోని వేములవాడ పట్టణానికి విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు గారితో పాటు రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పట్లోల సురేందర్ రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతిరెడ్డి, TUF టీవీ ఛానల్ చైర్మన్ వెంగళ భాస్కర్, ఉప అధ్యక్షుడు మల్లూరి అనిల్ కుమార్, వీరస్వామి మీడియా ప్రతినిధి తాడూరి గగన్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర ఉపాధ్యక్షరాలు జానకి రెడ్డి, సికింద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్ rk భూపాల్, గ్రేటర్ నాయకులు దయానంద్, జగన్ యాదవ్, చారి, 1969 వ సం" ఉద్యమకారుడు కొండస్వామి, సుదర్శన్ రావు యాదవ్, శివకుమార్ నేత. ఫోరం ఆఫీస్ ఇంచార్జి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు. ఉద్యమకారులందరికీ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ యెల్లపోశెట్టి ఘనంగా సత్కరించి రాజన్న లడ్డు ప్రసాదాన్ని అందజేశారు, అనంతరం ఏములాడ రాజన్నకు మొక్కులు చెల్లించారు, తదంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి పుష్పాంజలి సమర్పించారు. 21ఏప్రిల్ 2025తేదీన జరుగు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్లినరి గోడ పత్రికను ఆవిష్కరణ చేసి యాత్ర ప్రారంభమై అక్కడి నుండి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి రాజన్నకు మొక్కులు చెల్లించి అక్కడే ముగింపు చేసి ఉద్యమకారులకు భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు. అనంతరం జత్యాల జిల్లా వెళ్తున్నారని కళాకారుల రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి తెలియజేసారు. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యమకారుల కళాకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ 250 గజాల జాగ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఉద్యమకారులను గుర్తించటానికి ఒక కమిటీ వేయాలని ఉద్యమకారుల కళాకారులు అందరికీ గుర్తింపు కార్డులను అందజేయాలి అలాగే ఉద్యమకారులకు కళాకారులకు నెలనెలకు 25000 రూపాయల గౌరవ వేతనము అందజేసి ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఉద్యమకారులు, ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి,రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు బొజ్జ కనకయ్య, జిల్లా కళాకారుల న్యాయ సలహ దారులు నేరళ్ళ తిరుమల్ గౌడ్, ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కో ఆర్డినేటర్ బొడ్డు రాములు,జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య అధ్యక్షులు సావణ పెల్లి శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల అధ్య క్షులు వారాల దేవయ్య, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల ఫోరం ఉపాధ్యక్షులు కనపర్తి హనుమాన్, బుర్రి శంకరయ్య, బొడ్డు నారాయణ, ఆడేపు చందు, గుమ్మడి రాజేశం గౌడ్, మారుపాక శంకర్, ప్రధాన కార్యదర్శి మనువాడ లక్ష్మినారాయణ ,జిల్లా కోశాధికారి రమేష్ చారి, వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు మహిళ కళాకారుణీల అధ్యక్షురాల్లు దొంగరి లక్ష్మీరాజం, వేదిరే రవి, పోకల రమేష్, ఎరుపుల దేవయ్య, ఎర్ర దేవయ్య, మొగిలోజి లక్ష్మీరాజం, బిల్లా వెంకట్ నర్సు, వీర్నపల్లి కిషన్ వనం రాజయ్య సుద్దాల దేవయ్య ,వినీత్, పెండ్యాల బాల్రెడ్డి, అక్క పెల్లి లక్ష్మీ నారాయణ, మహిళా కోలాట కళాకారులు పడిగల స్వప్న, పల్లికొండ గౌతమి పెద్ద మేకల లక్ష్మి పందిరి విజయ 13 మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో పాటు150 మంది కళాకారులు పాల్గొన్నారు.

## డీలిమిటేషన్ పై అన్ని రాష్ట్రాలతో చర్చించాలి

- తెలంగాణ ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు




**చట్టం, హైదరాబాద్:** అన్ని రాష్ట్రాలతో చర్చించాకే కేంద్రం డీలిమిటేషన్‌పై ముందుకెళ్లాలని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు అన్నారు. ఆదివారం ఆయన బంజారాహిల్స్‌లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. డీలిమిటేషన్ అంశంపై చర్చలు జరుగుతున్నాయన్నారు. పార్లమెటులో చట్టం ఆమోదం పొందాకే కేంద్రం డీలిమిటేషన్ చేయాలన్నారు. పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాల భాగస్వామ్యం ఇంకా పెరగాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. కొన్ని రాష్ట్రాలు కేవలం సీట్లు గురించి మాత్రమే పోరాడటం లేదు.. పార్లమెంటులో తమ గళానికి ప్రాధాన్యత ఉండాలని అంటున్నాయని కేకే అన్నారు. డీలిమిటేషన్‌పై డీఎంకే చీఫ్, తమిళనాడు సీఎం స్టాలిన్ అధ్యక్షతన చెన్నైలో సమావేశం జరిగినప్పటికీ.. అందులో రేవంత్ రెడ్డి పాత్ర అద్భుతంగా ఉందని.. ఆయన హీరోలా వ్యవహరించారని కేకే ప్రశంసించారు. కేంద్రం డీలిమిటేషన్‌పై ఎలాంటి ఆలోచన చేయడం లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెబుతున్నారని.. అసలు ఆ ప్రశ్నే ఉత్పన్నం కాదన్నారు. 'జనాభా తగ్గించాలని మనమే అనుకున్నాం. ముగ్గురు పిల్లలు ఉంటే పోటీ చేయకూడదు అనుకున్నాం. ఆ క్రమంలో దక్షిణాదిలో జనాభా తగ్గిపోయింది. రాష్ట్రాల అధికారాలకనుగుణంగా డీలిమిటేషన్ ఉండాలని రాహుల్ గాంధీ చెప్పారు. దక్షిణాదికి 33శాతం సీట్లు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. చెన్నైలో సమావేశానికి దాదాపు అన్ని పార్టీలు పాల్గొనడం సంతోషంగా ఉంది. జనాభా ప్రాతిపదికన కాకుండా రాష్ట్రాల ప్రాతిపదికన ఎంపీ సీట్లు కేటాయించాలి' అని కేశవరావు అన్నారు. కేంద్రానికి రాష్ట్రం పంపించే నిధులపై, రాష్ట్ర అధికారాలపై మాట్లాడుతున్నామని ఈ సందర్భంగా కేకే అన్నారు. గత కొన్నేళ్లుగా దక్షిణాదిన జనాభా తగ్గుతుండగా.. ఉత్తరాదిన మాత్రం పెరుగోతందన్నారు. తద్వారా ఇప్పుడు దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రాల సమస్యలను కేంద్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు.

## ఐ.టి.ఎం యూనివర్సిటీ ప్రారంభ



**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** యువతీ యువకులకు అంతర్జాతీయంగా నాణ్యమైన విద్య, ఉపాధి నందించేందుకు ఐ.టి.ఎం యూనివర్సిటీ ఎంతగానో దోహదపడుతుందని ఆ సంస్థ సీఈవో కృష్ణ, నిజామాబాద్ శాఖ మేనేజర్ కరుణాకర్ అన్నారు. ఇందులో భాగంగా అడ్మిషన్ మీట్ ను 202526కు గాను ఆహ్వానించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలోని స్థానిక ఎఫ్.సి.ఐ కాలనీలో గల విశాల్ స్మార్ట్ ఎదురుగా ప్రారంభించబడిన ఐ.టి.ఎం యూనివర్సిటీ ని ఆసంస్థ సీఈఓ శ్రీ కృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతి థులు శ్రీ కృష్ణతోపాటు పాటు నిజామాబాద్ శాఖ మేనేజర్ కరుణాకర్ లు మాట్లాడుతూ యువతి యువకుల భవిష్యత్తును బంగారు బాట పైపు నడిపించేందుకు తమ సంస్థ స్థాపించబడిందన్నారు. తమ యూనివర్సిటీ ప్రత్యేక దక్షిణ భారతదేశ భాగస్వామి ఆధ్వర్యంలో ఎస్సార్ నగర్, నిజామాబాద్ లలో కలిసి ఐటిఎం యూనివర్సిటీ ద్వారా అడ్మిషన్ మీట్ 202526 అకాడమిక్ సంవత్సరానికి గాను ఆహ్వానిస్తున్నామని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా యువతీ యువకులు ఈ ప్రత్యేక సమావేశానికి హాజరై, వివిధ కోర్సులపై సమాచారాన్ని తెలుసుకుని, ఈ సదావకాశాన్ని అందిపుచ్చుకుని తమ ఆహ్వానాన్ని స్వీకరించవలసిందిగా కోరారు. ఐటిఎం యూనివర్సిటీ భారతదేశంలోని గ్వాలియర్ లో ఉన్న ప్రైవేట్ విశ్వవిద్యాలయమైన యూనివర్సిటీ 1997లో కళాశాలగా ప్రారంభమై 2011లో మధ్యప్రదేశ్ రాష్ట్ర శాసనసభ చట్టం ద్వారా విశ్వవిద్యాలయంగా స్థాపించబడిందని వివరించారు. నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను, అభివృద్ధి చేయడంలో తమ యూనివర్సిటీ విశిష్టత అమోఘమని తెలిపారు. అడ్మిషన్ అవకాశాల కోసం అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, డాక్టోరల్ ప్రోగ్రామ్స్ తోపాటు ఇంజనీరింగ్ ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్సీ, డాటా సైన్స్, మిషన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, రోబోటిక్స్, ఐ ఓ టి, ఇ.సీ.ఈ, ఇ.ఇ.ఇ, మెకానికల్, బీఎస్సీ ఫోరెన్ సిక్ సైన్స్, బీఎస్సీ నర్సింగ్, ఇటువంటి అన్ని కోర్సులకు సంబంధించి అతి తక్కువ ఖర్చుతో యువతకు ఉన్నత విద్యను అభ్యసించేలా తన యూనివర్సిటీ పనిచేస్తుందన్నారు. అలాగే తమ యూనివర్సిటీ క్యాంపస్ లో అన్ని వసతులతో పాటు తెలుగు ప్రాంతాల వారికి తగ్గట్లుగా భోజనాన్ని అందించడం తమ క్యాంపస్ ప్రత్యేకత అని చెప్పారు. ఇలాంటి నాణ్యతతో కూడిన వసతులను అందించడమే తమ లక్ష్యం అన్నారు. ప్రపంచ దేశాలలో తమ భవిష్యత్తు కు బంగారు బాట వేసుకునేందుకు తమ యూనివర్సిటీ అవకాశాలను కల్పిస్తోందన్నారు. ఈ మీట్ ను తప్పక సద్వినియోగించుకోవాలని తెలిపారు.

## వివాహ వేడుకలో మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా



**చట్టం ఎల్లారెడ్డి:** మండలంలోని మల్లయిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ బుచ్చయ్య కూతురు వివాహ వేడుకలో ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయిబాబా నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు కమ్మరి భాస్కర్, గ్రామ కమిటీ అధ్యక్షులు అశోక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగరాజు, సాయిబాబా గౌడ్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ కు బీదర్ లో దొంగనోట్ల ప్రింటింగ్ ప్రెస్ ఉన్నది



**చట్టం కరీంనగర్:** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన కామెంట్స్ చేశారు. కేసీఆర్‌కు బీదర్‌లో దొంగనోట్ల ప్రిటింగ్ ప్రెస్ ఉందని.. అక్కడ ప్రింటింగ్ చేసిన దొంగ నోట్లనే అసెంబ్లీ ఎన్నికల్లో పంచారని ఆరోపించారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచిన బీజేపీ ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డికి సన్మాన కార్యక్రమాన్ని ఆదివారం కరీంనగర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్టుగా హాజరైన బండి సంజయ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అప్పుల పాలైందని విమర్శించారు. రూ.6 లక్షల కోట్ల అప్పు ఉందని ప్రభుత్వమే చెబుతోందని గుర్తుచేశారు. బీఆర్ఎస్ సర్కార్ నిర్వాకం వల్ల ప్రభుత్వ భూములు అమ్మితే గానీ ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని చెప్పుకొచ్చారు. అయితే, కమీషన్లు ఇచ్చేవారికే కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తోందని బండి సంజయ్ ఆరోపించారు. ఆ కమీషన్లను కూడా 15 నుంచి 18 శాతానికి పెంచారన్నారు. డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా దక్షిణాది రాష్ట్రాలు శనివారం చెన్నైలో భేటీ కావటంపై బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశానికి ఎక్కువ ఆదాయం దక్షిణాది రాష్ట్రాల నుంచే వెళ్తుందని.. అలాంటి రాష్ట్రాలకు డీలిమిటేషన్‌లో కేంద్రం ఎలా అన్యాయం చేస్తోందని దక్షిణాది రాష్ట్రాలు మాట్లాడుతున్నాయని గుర్తు చేశారు. అసలు దేశ జీడీపీకి, డీలిమిటేషన్‌కు ఏం సంబంధమని బండి సంజయ్ ప్రశ్నించారు. డీలిమిటేషన్ పేరుతో లిక్కర్ దొంగలంతా ఒకే చోట చేరి దక్షిణాది పేరుతో డ్రామాలాడుతున్నారని బండి సంజయ్ కీలక ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ 6 గ్యారంటీలపై ప్రజలను మోసం చేసిందని బండి సంజయ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో ఇంకా 16 లక్షల మంది రైతులకు రుణమాఫీ కాలేదని తెలిపిన బండి సంజయ్.. ఇప్పటికే రుణమాఫీ పూర్తయ్యిందని అసెంబ్లీలో మంత్రి ప్రకటించడం సిగ్గుచేటని విమర్శించారు.

## ఇంద్రప్రస్థ కాలనీలో ఘనంగా ఇంటర్నేషనల్ ఉమెన్స్ మంత్ సెలబ్రేషన్స్




**చట్టం, నాగోల్ :** బండ్లగూడలోని ఇంద్రప్రస్థ కాలనీలో ఇంటర్నేషనల్ ఉమెన్స్ మంత్ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఇంద్రప్రస్థ కాలనీ అసోసియేషన్ మహిళా విభాగం సలహాదారు లయ కాలంశెట్టి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు కార్పొరేటర్లు చింతల అరుణ సురేందర్ యాదవ్, కొప్పుల నరసింహారెడ్డి, ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, వంగ మధుసూదన్ రెడ్డి, బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి, బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాసరెడ్డి, బిజెపి రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు సామ రంగారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ..స్త్రీ జాతి స్వేచ్ఛ సమానత్వం కోసం, వారి హక్కులు, మహిళా సాధికారికత కోసం అనాది కాలం నుండి పోరాటం జరుగుతుందన్నారు. విద్య, వైద్యం, ఉపాధితో పాటు పలు రంగాల్లో పురుషులతో సమానంగా మహిళలకు అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. మహిళలకు భారతదేశంలో లభించే గౌరవం ఏ దేశంలోనూ లభించదన్నారు. అద్వితీయమైన కృషి, పట్టుదలతో రాణిస్తూ మహిళల అభ్యున్నతి కోసం పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్న లయ కాలంశెట్టిని వారు అభినందించారు. వారు ముున్ముందు మరిన్ని కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇంద్రప్రస్థ కాలనీ అసోసియేషన్ మహిళా విభాగం సలహాదారు లయ కాలంశెట్టి మాట్లాడుతూ.. తమ కాలనీతో పాటు చుట్టుపక్కల కాలనీల్లో చిన్న చిన్న వ్యాపారాలు చేసే మహిళలలందరినీ ఒకచోటకు చేర్చి స్టాల్స్ ఏర్పాటు చేసి, వారి వ్యాపారాన్ని పెంచడం ద్వారా వాళ్లు తమ కుటుంబానికి అండగా నిలబడాలన్న ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఉమెన్స్ డే అంటే కేవలం ఆటల పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు కాదన్నారు. మహిళలు స్వావలంబన సాధించినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందన్నారు. ఈ వేడుకల్లో భాగంగా ఉదయం నుంచి రాత్రి వరకు వివిధ రకాల ఆటపాటలు, గేమ్స్, పజిల్స్, తంబోలా, డ్యాన్సులు, సాంస్కృతిక కార్యక్రమాలలో చిన్నారుల నుంచి వృద్ధ మహిళల వరకు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకురాలు లయ కాలంశెట్టి మహిళలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆటపాటల్లో గెలుపొందిన చిన్నారులు, మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి లయ కాలంశెట్టి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద అంబర్ పేట్ మాజీ కౌన్సిలర్లు, అన్ని డివిజన్ల నుంచి పార్టీలకతీతంగా రాజకీయ నాయకులు, మహిళలు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దక్షిణాదిలో బీజేపీ బలపడొద్దనే కుట్ర

- డీలిమిటేషన్ పై కాంగ్రెస్, బీఆర్ఎస్ అసలు రంగు బయటపడింది
- దేశంలో లేని సమస్యను ఈ పార్టీలు క్రియేట్ చేస్తున్నాయి
- దక్షిణాదికి అన్యాయం జరుగుతోందంటూ తప్పుడు ప్రచారం
- డీలిమిటేషన్ కు ఇంకా విధి విధానాలే ఖరారు కాలేదు.. చర్చ జరగలేదు
- కుటుంబ, అసమర్థ పార్టీలు ముఠాగా ఏర్పడి కేంద్రంపై బురదజల్లుతున్నాయి
- కేంద్రమంత్రి, బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి హాట్ కామెంట్స్

**చట్టం, హైదరాబాద్:** డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, బీఆర్ఎస్ అసలు రంగు బయటపడిందని కేంద్ర మంత్రి, బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. ఆదివారం నాంపల్లిలోని పార్టీ స్టేట్ ఆఫీసులో ఆయన మీడియాతో మాట్లాడారు. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) పై చెన్నైలో జరిగిన సమావేశంలో తెలంగాణ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీపడి మాట్లాడటం, వారి నిజ స్వరూపాన్ని బయట పెట్టిందన్నారు. ఇప్పటివరకు డీలిమిటేషన్‌పై ఉన్న చట్టాలు చేసింది కాంగ్రెస్ పార్టీనేనని కిషన్‌రెడ్డి అన్నారు. డీలిమిటేషన్ విధివిధానాలపై ఇంకా చర్చనే జరగలేదన్నారు. దానిపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు ఏదో జరిగిపోతోందని ప్రచారం చేయడం సరికాదన్నారు. డీలిమిటేషన్‌పై రేవంత్‌రెడ్డి, కేటీఆర్ కలిసి దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. దేశంలో లేని సమస్యను సృష్టించి.. బీజేపీకి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి పని చేస్తున్నాయని మండిపడ్డారు. నియోజకవర్గాల పునర్విభజనపై ఇప్పటివరకు పార్లమెంటులో లేదా కేబినెట్‌లో ఎటువంటి చర్చ జరగలేదని స్పష్టం చేశారు. కానీ, అవకాశవాద పార్టీలు దక్షిణాదికి అన్యాయం జరుగుతోందని తప్పుడు ప్రచారం చేస్తూ దిగజారుడు రాజకీయాలకు తెరలేపుతున్నాయని అన్నారు. దక్షిణాది ప్రజల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషి చేస్తోందని, భవిష్యత్తులోనూ చేస్తోందన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కర్ణాటక, తెలంగాణలో గెలిచేలా.. తమిళనాడులో మరింత పట్టు సాధించేలా అంకితభావంతో పని చేస్తున్నామని చెప్పారు. అయితే, దక్షిణాదిలో బీజేపీ బలపడకూడదనే రాజకీయ కుట్ర కోణంతో కాంగ్రెస్,డీఎంకే, బీఆర్ఎస్ పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు.



**ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీజేపీదే గెలుపు..**

కర్ణాటక, తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీజేపీ అధికారంలోకి వస్తుందని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గత పార్లమెంట్ ఎన్నికలతో పాటు, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ప్రజలు బీజేపీకి మద్దతుగా తీర్పు ఇచ్చారని వివరించారు. దక్షిణాదిలో బీజేపీ బలపడకూడదన్న కుట్రతో కాంగ్రెస్, డీఎంకే, బీఆర్ఎస్ పార్టీలు కలిసి దుష్ప్రచారం చేస్తున్నాయని వెల్లడించారు. కుటుంబ పార్టీలు, అసమర్థ పార్టీలు ముఠాగా ఏర్పడి, మోడీ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. డీలిమిటేషన్‌పై అసత్య ప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. డీలిమిటేషన్‌పై కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. ఏ ప్రాంతానికి అన్యాయం జరగకుండా అన్ని రాష్ట్రాలకు సమాన న్యాయం చేసేలా మోడీ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. డీలిమిటేషన్‌కు సంబంధించి ఏవైనా చట్టాలుంటే.. ఆ చట్టాలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో చేసినవేనని గుర్తుకు చేశారు. డీలిమిటేషన్ జరగాలంటే ముందుగా జనాభా లెక్కల సేకరణ జరగాలని, పార్లమెంటులో చట్టం చేయాలంటే మేధావులు, రాష్ట్ర ప్రభుత్వాల సలహాలు తీసుకోవాలని అన్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర చాలా కీలకంగా ఉంటుందన్నారు. 'చెన్నై సదస్సులో ప్రాంతీయ పార్టీల స్వప్రయోజనాలే కనిపిస్తున్నాయి. బీఆర్ఎస్ అధికారం కోసం తహతహలాడుతోంది. దేశంలో లేని సమస్యను సృష్టించి.. బీజేపీ, కేంద్రానికి వ్యతిరేకంగా సమావేశం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాత బంధం బయటపడింది. తమిళనాడులో కుటుంబ, కుంభకోణం పాలన జరుగుతోంది. దక్షిణాది ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది. వచ్చే శాసనసభ ఎన్నికల్లో కర్ణాటక, తెలంగాణలో అధికారంలోకి వస్తాం. తమిళనాడులో బీజేపీ మరింత బలపడుతోంది. కాంగ్రెస్ పాలిత మూడు రాష్ట్రాల్లో ఎన్నికలు వస్తే బీజేపీ అధికారంలోకి వస్తుంది. అన్ని రాష్ట్రాల్లో అభివృద్ధి జరగాలని కేంద్ర ప్రభుత్వం కోరుకుంటోంది' అని కిషన్‌రెడ్డి తెలిపారు.

## బాలకృష్ణ, ప్రభాస్, గోపీచంద్‌పై కేసు?

- బెట్టింగ్ యాప్‌లు ప్రమోట్ చేశారని న్యాయవాది ఫిర్యాదు
- యాప్ ఇచ్చిన డబ్బులను విదేశాలకు మళ్లించారని ఆరోపణ



**చట్టం హైదరాబాద్:** బెట్టింగ్ యాప్‌లను ప్రమో ట్ చేశారన్న అభియోగాలతో ప్రముఖ సినీనటులు నందమూరి బాలకృష్ణ, ప్రభాస్, గోపీచంద్‌పై హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదయినట్టు తెలుస్తున్నది. చైనాకు చెందిన ఫన్88 అనే బెట్టింగ్ యాప్‌ను ప్ర మోట్ చేశారని, దానివల్ల ఎంతోమంది యువత ఆర్థికంగా నష్టపోయారని పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు ప్రముఖ న్యాయవాది రామారావు తెలిపారు. చైనా యాప్ నుంచి వచ్చిన డబ్బులను మ్యూల్‌ఖాతాల ద్వారా ముగ్గురు నటు లు విదేశాలకు మళ్లించారని రామారావు ఆరోపించారు. ఫిర్యాదుకు ఆధారాలను జత చేసినట్టు చెప్పారు. ఈ మేరకు పోలీసులు ముగ్గురు నటులపై కేసు నమోదు చేశారని తెలిపారు. తెలంగాణ గేమింగ్ సవరణ చట్టం2017, డిజిటల్ మీడి యా కోడ్ కింద బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేయడం నేరమని ఈ సంద ర్భంగా చెప్పారు. దేశ భద్రతకు ముప్పు గా మారిన బెట్టింగ్ యాప్స్, వాటి యాక్సెస్‌ను బ్లాక్ చేయాలని, బీఎన్ఎస్ చట్టాల కింద, ఐటీ యాక్ట్‌లోని 66 ఎఫ్, బీ సెక్షన్ల ప్రకారం సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పోలీసులను రామారావు అభ్యర్థించారు.

రుణమాఫీపై మాటతప్పిన సర్కారు.. అన్నదాత కుతకుత! ఒకే మంత్రి, ఒకే ప్రభుత్వం, ఒకే ఉత్త ర్వు.. కానీ మాటలు మాత్రం వేర్వేరు. రూ.2 లక్షలకు పైగా ఉన్న రుణం చెల్లించిన తర్వాత రూ.2 లక్షలు ఖాతాల్లో జమ చేస్తామన్న అదే నోటితో, నేడు అసలు రూ.2 లక్షలకు పైగా రుణమాఫీ చేస్తామని తాము హామీ ఇవ్వలేదని, తమ ప్రభుత్వ నిర్ణయం కాదంటూ అదే మంత్రి తప్పించుకుంటున్నారు.


## రుణమాఫీపై మాటతప్పిన సర్కారు.. అన్నదాత కుతకుత!



**చట్టం హైదరాబాద్:** ఒకే మంత్రి, ఒకే ప్రభుత్వం, ఒకే ఉత్త ర్వు.. కానీ మాటలు మాత్రం వేర్వేరు. రూ.2 లక్షలకు పైగా ఉన్న రుణం చెల్లించిన తర్వాత రూ.2 లక్షలు ఖాతాల్లో జమ చేస్తామన్న అదే నోటితో, నేడు అసలు రూ.2 లక్షలకు పైగా రుణమాఫీ చేస్తామని తాము హామీ ఇవ్వలేదని, తమ ప్రభుత్వ నిర్ణయం కాదంటూ అదే మంత్రి తప్పించుకుంటున్నారు. తమ ఇందిరమ్మ ప్రభుత్వంలో, ప్రజా ప్రభుత్వంలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల రుణమాఫీ పూర్తిచేసి తీరుతామంటూ ఫోజులు కొట్టిన సీఎం, మంత్రులు ఇప్పుడు రుణమాఫీ చేయలేక చేతులెత్తేశారు. పూటకో మాట, గడువుకో లెక్క చెప్తూ రైతులను నిండాముంచారు. అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల సాక్షిగా రూ.2 లక్షల రైతు రుణమాఫీకి ప్రభుత్వం చరమగీతం పాడింది. కాంగ్రెస్ సర్కారు వస్తే తమకు రూ.2 లక్షల రుణమాఫీ అవుతుందని కొండంత ఆశపడిన రైతులను పచ్చిమోసం చేసి మొండిచెయ్యి చూపించింది. దీంతో రెండు లక్షలకు పైగా ఉన్న మొత్తాన్ని బ్యాంకుల్లో చెల్లించి, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షలు ఎప్పుడు మాఫీ అవుతాయోనని ఎదురుచూసిన రైతాంగం ఇప్పుడు కుతకుత ఉడికిపోతున్నది. ప్రభుత్వంపై ఆగ్రహంతో రగిలిపోతున్నది. అధికారంలోకి రాగానే 2023 డిసెంబర్ 9న ప్రతి రైతుకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్న హామీని విస్మరించిన సీఎం రేవంత్‌రెడ్డికి ఏడు నెలల తర్వాత రుణమాఫీ హామీ గుర్తుకొచ్చింది. ఈ మేరకు 2024 జులై 15న రుణమాఫీకి సం బంధించి మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ మార్గదర్శకాల్లో రూ.2 లక్షల లోపు రుణాలతోపాటు రూ.2 లక్షలకు పైగా ఉన్నా వాటిలో రూ.2 లక్షల వరకు మాఫీ చేస్తామని ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్నది.

## ఆర్టీసీ బస్సు – కారు ఢీకొని ముగ్గురు దుర్మరణం

- మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారే
- సూర్యాపేట జిల్లా బీబీగూడెం వద్ద ఘటన



**చట్టం సూర్యాపేట:** సూర్యాపేట జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సు, కారు ఢీకొనడంతో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు దుర్మరణం చెందారు. ఈ విషాద ఘటన చివ్వెంల మండలం బీబీగూడెం వద్ద చోటుచేసుకుంది. ఆర్టీసీ బస్సు కారు ఢీకొని దంపతులు, ఎనిమిదేళ్ల కుమార్తె ఘటనా స్థలంలోనే మృతి చెందగా.. తీవ్ర గాయాల పాలైన మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మృతులను గడ్డం రవీందర్, రేణుక, రితిక (8)గా గుర్తించారు. ఖమ్మం నుంచి సూర్యాపేట వెళ్తున్న బస్సు ఎదురుగా వస్తున్న కారు పరస్పరం ఢీకొనడంతో ఈ దుర్ఘటన జరిగింది. పెద్ద శబ్దం రావడంతో హుటాహుటిన స్థానికులు అక్కడికి చేరుకొని పోలీసులకు సమాచారం ఇచ్చారు. క్షతగాత్రులను ఏరియా ఆస్పత్రికి తరలించారు. బస్సు, కారు వేగంగా రావడం, మలుపు తీసుకొనే క్రమంలో కారు అదుపు తప్పి బస్సును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ఈ ఘటనలో కారు నుజ్జునుజ్జయింది. కారు వెనుక భాగంలో కూర్చొన్న రేణుక, రితిక.. డ్రైవర్ పక్కన కూర్చొన్న రవీందర్ అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. పోలీసులు ఘటనా స్థలంలో మృతదేహాలను బయటకు తీసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే వారి బంధువులకు సమాచారం ఇచ్చారు. అయితే, కారు వేగంగా రావడం వల్ల ఈ ప్రమాదం జరిగిందా? బస్సు వేగంగా రావడం వల్లా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. మృతులంతా ఒకే కుటుంబానికి చెందినవారు కావడంతో విషాద ఛాయలు అలముకున్నాయి.

## శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

**ఆహ్వాన పత్రికలు విడుదల చేసిన ఎమ్మెల్యే**



**చట్టం రామగుండం:** రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సిన్ సింగ్ చేతుల మీదుగా శ్రీ రేణుకా దేవి ఎల్లమ్మ దేవస్థానం ప్రతిష్ఠాపన ఆహ్వాన పత్రిక విడుదల చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పారిశ్రామిక ప్రాంతంలోని ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని శ్రీ రేణుకా దేవి ఎల్లమ్మ తల్లి ప్రతిష్టాపన 2, 3, 4 తేదీ లలో బోనాలు, 20, 21, 22, 23, తేదీలలో జరుగు బోనాల ఉత్సవాలలో గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని గౌడ బాంధవుల కుల దైవం, గ్రామ దేవత అయిన రేణుక ఎల్లమ్మ తల్లి ప్రతిస్థాపన కార్యక్రమానికి గోదావరిఖనిలోని అన్ని కులాల వారు అందరూ పాల్గొనాలని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో పారిశ్రామిక ప్రాంత గౌడ సంఘం నాయకులు మెరుగు హనుమంతు గౌడ్, బొల్లపల్లి రాజమల్లు గౌడ్, బాలసాని స్వామి గౌడ్, వంగ శ్రీనివాసు గౌడ్, కోట రవి గౌడ్, జనగాం శ్రీనివాస్ గౌడ్, మొడెం సురేందర్ గౌడ్, బండి రమేష్ గౌడ్, బెందె,నాగభూషణం గౌడ్, పొన్నం విజయ్ కుమార్ గౌడ్, పొన్నం లక్ష్మన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యువతరం భగత్ సింగ్ బాటలో నడవాలి

**మోడీ మతోన్మాద వైఖరిని ప్రశ్నించండి**





**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మామిడిపల్లిలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా పార్టీ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్గురు, సుకుదేవ్, 94వ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ విగ్రహానికి పుల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమనికి మామిడిపల్లి గ్రామ కార్యదర్శి పర్స సత్యం అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా సబ్ డివిజన్ కార్యదర్శి బి.కిషన్, కార్మిక సంఘం నాయకులు ఎం. ముత్తేన్నలు హాజరై మాట్లాడుతూ, తెల్ల దొరల పరిపాలన నుండి భరతమాత బానిస సంకెళ్లు తెంచడానికి రక్తాన్ని చిందించారన్నారు. వీర తిలకంగా దిద్ది పార్లమెంటు పై దాడి చేసి బ్రిటీష్ గుండెల్లో నిప్పు కానికలు నిద్రపోయిన భగత్ సింగ్. వారి ఆశయ సాధన దారిలో నడవాలని వారు అన్నారు. నేడు నరేంద్ర మోడీ చేస్తున్న మత రాజకీయాలను యువత ప్రశ్నించాలన్నారు. యువత మత్తుకు బానిసలు కాకుండా ఈ దేశ స్వేచ్ఛ కోసం, సమానత్వం కోసం పోరాడాలని వారు పిలుపునిచ్చారు. యువత అందరూ కలిసి ఈ దేశంలో ఉన్న రాజకీయాలను ప్రశ్నించాలని వారు తెలియజేశారు. పిడిఎస్యు రాష్ట్ర నాయకులు అనిల్ కుమార్ మాట్లాడుతూ, ఈ దేశం ఏ కులానిది ఏ మతాన్నిది కాదు అని అందరిని భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్కరు నడుచుక పోవాలని వారు సూచించారు. యువత అందరూ భగత్ సింగ్, రాజ్గురు, సుఖదేవులను ఆదర్శంగా తీసుకొని ఈ మతోన్మాద ఫాసిస్టు బిజెపి ప్రభుత్వం వారిని ప్రశ్నించాలని వారు కోరారు. విద్య కాషాయికరణను వ్యతిరేకించాలని, నూతన జాతీయ విద్యా విధానంను వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు ఎం నరేందర్, టి యు సి ఐ నాయకులు అరవింద్, తుర్పటి, నజీర్, శ్రీనివాస్, పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు దుర్గ ప్రసాద్, పి డి ఎస్ యు ఏరియా ఉపాధ్యక్షులు వినోద్, సహాయ కార్యదర్శి సిద్ధు, నాయకులు, బాలకృష్ణ, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారక్క ఆలయం వద్ద ఈకో పార్క్



**చట్టం రామగుండం :** సింగరేణి రామగుండం ఏరియా1 అద్వర్యంలో గోదావరి నది తీర ప్రాంతంలో ఉన్న సమ్మక్క సారలమ్మ గుడి వద్ద ఈకో పార్కు, రోడ్లు, షెడ్స్, టాయిలెట్స్, సైడ్ వాల్సు, స్నాన ఘట్టాలు, పుష్కర ఘాట్ తదితర మౌలిక వసతులను సింగరేణి ద్వారా సుమారు 3 కోట్ల విలువైన పనులను ప్రారంభించుకోవడం జరిగింది. మరియు 98 లక్షలతో జీడికే ఓసి 5 పక్కన ఉన్న కబురస్తాన్ లో పలు మౌలిక సదుపాయాల పనులను రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మరియు రామగుండం ఏరియా 1 జిఎం డి. లలిత్ కుమార్ చేతుల మీదుగా భూమి పూజ చేసి పనులను ప్రారంభించడం జరిగింది. రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ సింగరేణి ద్వారా ఇటీవల సుమారు 15 కోట్ల రూపాయలతో నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను ప్రారంభించుకోవడం జరిగిందనీ మరియు రోడ్ల విస్తరణ పనులు, పలు రకాల అభివృద్ధి పనులను కూడా త్వరలో పూర్తి చేసే విధంగా ప్రణాళికలు చేపడుతున్నాము అని తెలిపారు. ఎన్నడ లేనివిధంగా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంత అభివృద్ధి కోసం మున్సిపల్ కార్పొరేషన్ మరియు సింగరేణి ద్వారా అనేక అభివృద్ధి పనులను చేపడుతున్నామని తెలిపారు. తెలంగాణలోనె ప్రసిద్ధి చెందిన సమ్మక్క సారలమ్మ జాతర వచ్చే సంవత్సరం ఉన్నందున మన గోదావరి నది తీరంలో ఉన్నటువంటి సమ్మక్క సారలమ్మ గుడిని ఒక పర్యాటక ప్రాంతంగా చేసేలా సింగరేణి ద్వారా పలు రకాల అభివృద్ధి పనులను ప్రారంభించటం జరిగిందని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ప్రాంతాన్ని ఒక పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుటకు అన్ని రకాల ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. వచ్చే ఏడాది నిర్వహించు జాతర అంగరంగ వైభవంగా నిర్వహిస్తామనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహంకాళీ స్వామీ, పెద్దెల్లి ప్రకాష్, పొలసాని శ్రీనివాస్, అధికారులు ఎస్ఒటు జిఎం గోపాల్ సింగ్, డిజీఎం పర్సనల్ కిరణ్ బాబు, జితేందర్ సింగ్, వర ప్రసాద్, వసంత కుమార్, కుమారస్వామి, రాజు, దుర్గ ప్రసాద్, వీరారెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## టీఎన్ఎస్ఎఫ్ మోడల్ ఎంసెట్ నీట్ పరీక్ష విజయవంతం




**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** తెలుగునాడు విద్యార్థి సమాఖ్య టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విఆర్కే అకాడమీలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు మోడల్ ఎంసెట్ నీట్ పరీక్షను నిర్వహించడం జరిగింది.ఈ పరీక్షలు 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు మాట్లాడుతూ ఎంసెట్,నీట్ పరీక్షలకు పోటీ తీవ్రంగా పెరిగిపోవడం జరిగిందని సరైన ప్రణాళిక తో ముందుకు వెళ్తేనే మంచి కళాశాలల్లో సీటు పొందడం జరుగుతుందని విద్యార్థులకు సూచించారు.ఈ పరీక్ష నిర్వహించడానికి సహకరించిన ఆర్కే విద్యాసంస్థల సీఈవో జైపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్కే ప్రిన్సిపాల్ దత్తాద్రి,కోఆర్డినేటర్ నవీన్,టీఎన్ఎస్ఎఫ్ జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ అంజల్ రెడ్డి,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్,ఉపాధ్యక్షులు వెంకటరమణ,గంప ప్రసాద్ అధ్యాపకులు గోవర్ధన్ రెడ్డి,శ్రీధర్,మహేష్ నరేష్,ధర్మపురి,శేఖర్,నవీన్,శ్రీ వాణీలు పాల్గొనడం జరిగింది.

# బిజెపి మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం!

**షహీద్ భగత్ సింగ్ పోరాటమే స్ఫూర్తి కావాలి**




**చట్టం రామగుండం :** భగత్ సింగ్ రాజు గురు సుగుదేవుల 94వ వర్ధంతి సందర్భంగా గోదావరిఖని పట్టణంలో ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్), ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, పీ వై ఎల్ జిల్లా అధ్యక్షులు కే ధర్మేందర్ లు మాట్లాడుతూ.. ఇంక్విలాబ్ జిందాబాద్ అని నినదిస్తూ భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవ్. చేసిన తిరుగుబాటు ఆనాడు యావత్ దేశాన్ని వారి వైపు తిప్పుకుందన్నారు. భారత మాత విముక్తి కోసం ఆ యువకులు ముగ్గురు ఉరికొయ్యలను ముద్దాడారు జలియన్ వాలా బాగ్ ఉదాంతం జరిగినప్పుడు భగత్ సింగ్ వయస్సు సరిగ్గా 12 ఏళ్లు భారతీయుల నెత్తురుతో తడిసిన ఆ నేలను చూసి చలించి పోయాడని చిన్న వయసులోనే దేశం పట్ల ప్రజల పట్ల మక్కువ పెంచుకున్నాడన్నారు. విశ్వమానవ సౌభ్రాతృత్వం కోసం మనుషులంతా ఒక్కటే అనే భావన కోసం ఉద్యమించాడన్నారు. దేశంలో భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో నేటి విద్యార్థి యువతరం పోరాడాల్సిన కర్తవ్యం మరింత పెరుగుతూ వస్తుందని దేశాన్ని పాలిస్తున్న పాలకులు యువతను, యువశక్తిని, మానవ శక్తిని. ధ్వంసం చేస్తున్నాయన్నారు. ప్రభుత్వాలు పాలకవర్గాల విధానాలతో సామ్రాజ్యవాదం నేడు విశృంకాలంగా విజృంభిస్తుందని అన్నారు. ఒకపక్క పెట్టు వాడిదారి వర్గాలు మరో పక్క భౌల జాతి సంస్థలు దేశ వనరులను, సంపాదన కొల్లగొట్టడమే ప్రధాన ఎజెండాగా ముందుకు వస్తున్నాయని దేశ ప్రజల స్వేచ్ఛను, హక్కులను, హరించి వేస్తున్నాయన్నారు. మరోవైపు అమెరికా సామ్రాజ్యవాదం రోజురోజుకు బిసలు కొడుతూ విషం చెబుతుందన్నారు. అమెరికా నూతన అధ్యక్షుడిగా ట్రంపు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే అమెరికాలో ఉన్న విదేశీ యువతి, యువకులను నిర్ధక్షిణంగా సంకెళ్లు వేసి వారి దేశాలకు గెంటేస్తున్నారన్నారు. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల అప్పుడు అధికారం కోసం అమలుకు సాధ్యం కానీ అనేక అమీలను, పథకాలను, వాగ్దానాలను చేసిందన్నారు అమలు చేయడంలో తీవ్రంగా విఫలమవుతున్నాయి అన్నారు. దేశాన్ని, రాష్ట్రాన్ని అప్పల ఊగులోకి నెట్టివేస్తోందన్నారు. రాష్ట్రంలో, దేశంలో నిరుద్యోగం రోజురోజుకు రెట్టింపు అవుతున్నదని ఒక పక్క గంజాయి , డ్రగ్స్, మారక ద్రవ్యాలు, మద్యం, మత్తు పదార్థాలు యువతను, సమాజాన్ని, కలుషితం చేస్తున్నాయని మరోపక్క సైబరు నేరాలు విజృంభిస్తున్నాయని వీటికి వ్యతిరేకంగా విద్యార్థి యువజన ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. దేశ ప్రగతి కోసం విద్యార్థి, యువశక్తిని వినియోగం చేసుకోవాల్సిన పాలక ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం చేత యువత పెడదారులు పడుతున్నారని అన్నారు. ఇలాంటి ప్రమాదకర పరిస్థితుల్లో మన దేశ భవిష్యత్తును కాపాడుకునే బాధ్యత విద్యార్థి, యువతరం తీసుకోవాలని అందుకోసం భగత్ సింగ్, రాజుగురు, సుఖదేల పోరాట స్ఫూర్తితో చైతన్యవంతమై ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీ వై ఎల్, ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర,జిల్లా నాయకులు ఈ నరేష్, ఈ రామకృష్ణ, ఐ రాజేష్, ఎస్ రాజన్న, కొండ్ర మొగిలి, ఎం కొమరయ్య, పీ మొండయ్య, ఎన్ సి బాబు, సీ హెచ్ శేఖర్, ఎస్ ప్రసాద్, ఏ చంద్రయ్య,జనగామ బానేష్, కిరణ్, అవినాష్, సదయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరం...



- **సీఎంఆర్ఎఫ్ ద్వారా పేదలను ఆదుకుంటున్న ప్రభుత్వం**
- **కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు**

**చట్టం కోరుట్ల :** అనారోగ్య సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్యతరగతి ప్రజలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఆదివారం కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గంలోనీ కోరుట్ల పట్టణ మండలానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి 11 లక్షల 54 వేల 500 రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డితో కలిసి పంపిణీ చేశారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైనా వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందజేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నాల అంజిరెడ్డి, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్, పుప్పాల ప్రభాకర్, ఎంబేరి నాగభూషణం, ఎంభేరి సత్యనారాయణ, చిటిమేల్లి రంజిత్ గుప్తా, ఎలిశెట్టి భూమారెడ్డి, నేమూరి భూమయ్య, తునికి సాయి, చిట్యాల లక్ష్మీనారాయణ, తెడ్డు విజయ్, తోట గంగాధర్, ఆరెల్లి వెంకటి, పోతుగంటి శంకర్ గౌడ్, సోగ్రాభి జిందమ్ లక్ష్మీనారాయణ, ముక్కెరలింబాద్రి, గుగ్గిళ్ల సురేష్ గౌడ్, సరికెల్ల నరేష్, ధోడా రంజిత్ రెడ్డి, మరిపెల్లి జనార్దన్, పల్లపు అశోక్, తేలు రాజకుమార్, యూట్యూబ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## మధుర జ్ఞాపకాలతో పరిసరాలను మైమరపించిన పూర్వ విద్యార్థులు




**చట్టం, అబ్దుల్లాపూర్మెట్ :** దాదాపు 25 ఏళ్ళ క్రితం వాళ్ళంతా ఒకే స్కూల్లో చదువుకున్నారు. ఆ తర్వాత ఎక్కడెక్కడో స్థిరపడ్డారు. కొందరు ప్రైవేటు ఉద్యోగాలు చేస్తుంటే మరికొందరు ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. ఇంకొందరు వ్యాపారాలు చేసుకుంటున్నారు. వీళ్ళంతా 25 ఏళ్ళ తర్వాత బాటసింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకొని ఇలా కలుసుకున్నారు. ఆపూర్వ కలయిక వేల ఆనందంతో ఆటలాడుకున్నారు. పాటలు కూడా పాడుకున్నారు. మరోసారి చిన్నపిల్లల్లా మారి ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. వీళ్ళంతా రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం బాటసింగారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు. ఇన్నాళ్ళకు చిన్ననాటి మిత్రులను కలుసుకోవడంతో చెప్పలేని అనుభూతికి లోనయ్యారు. సంతోషంతో అలయి బలాయ్ చేసుకున్నారు. చదువుకునే రోజుల్లో చేసిన కొంటె పనులను గుర్తు చేసుకొని ఎంజాయ్ చేశారు. అనంతరం గురువులను శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయెద్ది, రంగయ్య, నరసింహరావు, హేమలత, నిర్వాహకులు మొగుళ్ళ సంతోష్రెడ్డి, బచ్చిగళ్ళ భూపాల్, సుక్క లింగస్వామి, మేడిపల్లి బాల్రాజ్ గౌడ్, బండిగారి రాజేశ్వర్, గిరిజ, హేమలత తదితరులు ఉన్నారు.

## గ్రామంలో ఛావా సినిమా ప్రదర్శన



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూర్ మండలం గుత్ప గ్రామంలోని లక్ష్మీ నరసింహ కళ్యాణ మండపంలో ఆదివారం రోజు మహావీరుడు ఛత్రపతి శంభాజీ మహారాజ్ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన ఛావా చిత్రాన్ని స్క్రీన్‌పై ప్రదర్శించారు. ఈ ప్రదర్శనకు గ్రామ ప్రజలు, పిల్లలు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో హాజరై, శంభాజీ మహారాజ్ వీరోచిత గాథను, ధైర్యసాహసాలు, త్యాగం, స్వరాజ్య పరిరక్షణ కోసం చేసిన పోరాటం గ్రామస్థులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ఇలాంటి చరిత్ర పరమైన చిత్రాలను ప్రదర్శించడం ద్వారా యువతలో దేశభక్తిని, ధర్మ పరిరక్షణపై అవగాహనను పెంపొందించవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన గుత్ప గ్రామ హనుమాన్ స్వాములు, గూండ్లపల్లె యువతకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పరామర్శ



**చట్టం / పరకాల :** పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దావు పరమేశ్వర్ తండ్రి బొంబాయి (దావు) ఆగయ్య పరమపదించినారు. కావున వారి భౌతికాయనికి పూలమాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి,నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతి తెలియపరచిన కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ కమిటీ అధ్యక్షులు కొయ్యాడ శ్రీనివాస్ ,ఉపాధ్యక్షులు ఒంటేరు శ్రవణ్,వర్కింగ్ ప్రెసిడెంట్ పొరండ్ల వేణు,దుబాసి వెంకటస్వామి, మీడియా ఇంచార్జి ధార్న వేణు,సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం శివకుమార్, సూర సతీష్,బాసాని సుమన్,సుంకరి దిలీప్,పిట్ట దేవేందర్ సంఘీభావం తెలియజేశారు.

## శ్రీ లింబాద్రి లక్ష్మి నృసింహ స్వామిని దర్శించుకున్న ఎన్నికల కమిషన్ సెక్రటరీ



**చట్టం భీంగల్ :** నిజామాబాద్ జిల్లా భీంగల్ పట్టణ కేంద్రంలోని సుమారు 5 కిలో మీటర్ల దురం లో కొలువైన దక్షిణ బద్రీనాథ్ గా కొలువ బడే శ్రీ లింబాద్రి లక్ష్మి నృసింహ స్వామి వారిని ఆదివారం రోజు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ సెక్రటరీ అశోక్ కుమార్ కుటుంబ సామెతంగా దర్శించుకున్నరు. వారికి ఆలయ వంశ పరంపర్య వేద పండితులు నంబీ పార్థ సారథి, విజయ సారథి లను మర్యాదపూర్వకంగా స్వాగంతించి ప్రత్యేక పూజ నిర్వహించి స్వామి వారి దర్శనం చేయించి శేష వస్త్రం ప్రసదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.. అలాగే పిఠాధిపతి 1008 సత్యాత్మ శ్రీపాదుల వారిచే ఆశీర్వాదం అందజేసినారు. ఈ కార్యక్రమంలో అలయ అర్చకులు నంబీ వాసు దేవ చార్యులు, వేల్పూర్ వాసు, నంబీ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది రావుట్ల అరవింద్, ఎడ్ల శ్రీకాంత్, సాయిలు తదితరులు పాల్గొన్నరు..

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**చట్టం, ముప్కాల్ :** ముప్కాల్. జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 198384 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు నేర్పిన ఆనాటి ఉపాధ్యాయులైన తిరుపతి రెడ్డి ,పుష్ప నాథ్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి మరియు అంజయ్య తదితరులను విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులను సాంప్రదాయ పద్ధతిలో సభా స్థలానికి ఘనంగా స్వాగతం పలికారు. ఉపాధ్యాయులకు పుష్ప గుచ్చాలు అందజేస్తూ వేదిక పైకి సగౌరవంగా తీసుకెళ్లారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థుల వివిధ స్థాయిలో స్థిరపడడం గర్వకారణంగా ఉందన్నారు. స్నేహితులందరూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాలు, మెమంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వర్ , లోక నరసయ్య, బ్రహ్మదండి చిన్నయ్య, చింత రాజేశ్వర్, సీతారాం, లింబాద్రి తదితరులు పాల్గొన్నారు

## 1999 2000 విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన..

**చట్టం భీంగల్ :** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలోని పల్లికొండ గ్రామ జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నంత పాఠశాల పూర్వ విద్యార్థులు ఆదివారం ఎల్జే ఫంక్షన్ హాల్ లో 1999 2000 టెన్త్ బ్యాచ్ 25వ వసంతాల సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు, ఉపాధ్యాయులు మోహన్ మహి కాంత్ శ్రీనివాస్, ఇంద్రకరణ్ రెడ్డి, బాల్రాజ్, ధర్మపురి, ఉపాధ్యాయులు లకు సన్మానించి కార్యక్రమానికి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గాండ్ల నవీన్, పుప్పాల శ్రీనివాస్, పరిగెల జనార్ధన్, బాల్రాజ్, సాగర్, నరేష్, వినోద్, అశోక్, గంగాధర్, శ్రీనివాస్, సతీష్, ధర్మరాజ్, మనోజ్, ప్రదీప్, గంగ బాబు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



PRINTED, PUBLISHED AND OWNED BY SIRIGADA PRASAD AND PRINTED AT INDUR OFFSET PRINTERS, OPPOSITE CHEER HANUMAN TEMPLE, WEEKLY BAZAR, NIZAMABAD DISTRICT,TELANGANA 503001., AND PUBLISHED AT: H.NO. 3-3-486/2, GAYATHRINAGAR, VARNI ROAD, NIZAMABAD DISTRICT, TELANGANA - 503001.,EDITOR: SIRIGADA PRASAD. RNI.NO. TELTEL/2010/32350. CELL ;9948884497. PRASADSIRIGADA27@GMAIL.COM